



# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL | ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి | గురువారం 08-06-2023 | సంపుటి: 04 | సంచిక: 246 | పేజీలు: 8 | వెల: రూ 3-00

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..



తాడేపల్లి: ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా జీపీఎస్‌ను తీసుకువచ్చింది. అలాగే, జిల్లా కేంద్రాల్లో పనిచేసేవారికి 12 శాతం నుంచి 16శాతం హెచ్‌ఆర్‌ఏను పెంచింది. ఇక, 12వ పీఆర్సీ నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలుకు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం తరఫున సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేశారు. అప్పుడు వైఎస్సార్ ఇప్పుడు సీఎం జగన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారు. మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి సీఎంగా ఉంటారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ న్యాయం జరుగుతుంది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్‌లో ఇచ్చిన హామీలకు, కొత్త పీఆర్సీ కమిటీ వేసేందుకు ఆమోదం తెలిపినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు. సీపీఎస్ ఉద్యోగులకు కూడా న్యాయం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు కూడా జీపీఎస్‌ను స్వాగతించాలి. గత ప్రభుత్వం కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చెప్పారు.. చేశారా?. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలపై కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాదనే ఆలోచనే వద్దు. కచ్చితంగా మళ్లీ ఈ ప్రభుత్వమే వస్తుంది. 2024లో మళ్లీ సీఎం అయ్యేది వైఎస్ జగన్మోహన్ రెడ్డే అని అన్నారు. ఇదిలా ఉండగా.. సచివాలయం వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. 23 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల నెరవేరింది. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. ఏపీ చరిత్రలో ఈరోజు ఒక మహత్తర ఘట్టం. 2009 నుంచి 2013 మధ్య రిక్రూట్ అయిన వారిని కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాం. నిన్నటి వరకూ దినదిన గండం నూరేళ్ల ఆయుష్షులాగా మేం ఉద్యోగాలు చేశాం. 2023 నాటికి ఐదేళ్లు పూర్తయిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ కూడా పర్మినెంట్ చేయాలని సీఎం జగన్‌ను కోరుతున్నాం. జగనన్నే మా భవిష్యత్తు. కాంట్రాక్ట్ ఉద్యోగుల భద్రతకు మారు పేరు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి. గత సీఎం కాంట్రాక్ట్ తుప్పు తెచ్చాడు. సీఎం జగన్ ఆ కాంట్రాక్ట్ తుప్పును వదిలించారు. 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకునే వ్యక్తి చేయలేని పనిని సీఎం జగన్ చేసి చూపించారు. పులి కడుపున పులే పుడుతుంది. ఈ క్రమంలో జై జగన్ నినాదాలతో సచివాలయం ప్రాంగణం హోరెత్తింది. తమను క్రమబద్ధీకరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగులు నినాదాలు చేశారు.

## ప్రభుత్వ పెన్షన్ విధానంపై బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం



అమరావతి: సీఎం జగన్ అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ పెన్షన్ విధానంపై బిల్లు రూపొందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 'ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023' పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలుకు మంత్రివర్గంలో నిర్ణయించారు. 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 12వ పీఆర్సీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

కేబినెట్ ఆమోదించిన నిర్ణయాలు ఇవే..

అమ్మఒడి పథకం అమలును జూన్ 28కి వాయిదా వేస్తూ నిర్ణయం. రాష్ట్రంలోని కొత్త మెడికల్ కళాశాలల్లో 706 పోస్టుల భర్తీకి ఆమోదం. ప్రభుత్వ పింఛన్ విధానంపై బిల్లు రూపొందించేందుకు ఆమోదం. ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ ద్వారా రూ.5వేల కోట్ల రుణ సేకరణకు అనుమతి. జూన్ 12 నుంచి 17 వరకు జగనన్న విద్యా కానుక వారోత్సవాల నిర్వహణకు ఆమోదం. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు' అవార్డుల ప్రదానం. ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో 6,840 పోస్టుల భర్తీకి ఆమోదం. వైద్య విధాన పరిషత్‌ను రద్దు చేసేందుకు నిర్ణయం. అందులో పని చేస్తున్న 14,653 మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా నియామకం. సీపీఎస్ రద్దు చేసి జీపీఎస్ తీసుకురావాలని నిర్ణయం. జిల్లా కేంద్రాల్లోని ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ 12 నుంచి 16 శాతానికి పెంపు. అదనంగా 2.73 శాతం డీఏ పెంపునకు ఆమోదం. చిత్తూరు డెయిరీ ప్లాంట్‌కు 28 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన ఇచ్చేందుకు అంగీకారం. 18.58 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు స్మార్ట్ మీటర్ల బిగింపునకు రూ.6,888 కోట్లను వ్యయం చేసేందుకు మంత్రి వర్గం ఆమోదం. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ.445 కోట్ల రుణాల కోసం ఏపీ ఎఫ్‌ఎస్‌ఎల్‌కు అనుమతిస్తూ కేబినెట్ ఆమోద ముద్ర. టోఫెల్ సర్టిఫికేషన్ కార్యక్రమం అమలుకు కేబినెట్ ఆమోదం. 3 తరగతి నుంచి 10 తరగతి వరకూ విద్యార్థులకు టోఫెల్ శిక్షణ ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదించింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ ఉభయ ప్రయోజనకరం: మంత్రి చెల్లుబోయిన

సచివాలయం: ఏపీలో 6,840 కొత్త పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్పష్టం చేశారు. అలాగే, నర్సాపురం ఫిషరీస్ కాలేజ్ అండ్ యూనివర్సిటీకి 140 పోస్టులకు, 476 గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఇక, సీపీఎస్ విధానం రద్దు చేసి జీపీఎస్‌కు ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. కాగా, మంత్రి చెల్లుబోయిన సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ ఉభయ ప్రయోజనకరం. హెచ్‌ఆర్‌ఏను 12 శాతం నుంచి 16శాతానికి పెంచాం. కొత్త మెడికల్ కాలేజీల్లో 2,118 సహా మరికొన్ని శాఖల్లో పోస్టులు, సీతానగరం పీహెచ్‌సీ అప్‌గ్రేడ్‌కు 23 పోస్టులకు కేబినెట్ ఆమోదం. ప్రతీ మండలంలో 2 జూనియర్ కాలేజీలకు ఆమోదం.? కడప మానసిక వైద్యశాలలో 116 పోస్టులకు కేబినెట్ ఆమోదం. 3వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపునకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. కో-ఆపరేటివ్ సొసైటీల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు ఆమోదం. చిత్తూరు డెయిరీకి 28.35 ఎకరాల భూమికి 99 ఏళ్లకు లీజుకు నిర్ణయం.



విశాఖ మానసిక వైద్యశాలలో 11 పోస్టుల మంజూరు. ఇక, ఒడిశా మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్టు వెల్లడించారు. బాధితుల కోసం 50 అంబులెన్స్‌లు పంపించినట్టు తెలిపారు. మరణించిన కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియాకు ఆమోదం తెలిపిందన్నారు. అనంతపురం, సత్యసాయి జిల్లాలో? విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు. ఈనెల 12 నుంచి విద్యాకానుక పంపిణీకి నిర్ణయం. ఈనెల 28 నుంచి అమ్మఒడి పథకం అమలుకు నిర్ణయం. నాడు-నేడు కింద పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు ఆమోదం. జగనన్న ఆణిముత్యాలు పథకం అమలుకు ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు. రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలను కమిటీలకు అప్పగింత. ఈ ఆలయాల నిర్వహణ బాధ్యత అర్చకులదే. ఐదేళ్ల పాటు ఈ నిర్ణయం అమలులో ఉంటుంది. పాడి రైతులకు సరైన ధర కల్పించాం. ఇవాళ పాల సేకరణ పెరిగింది. పాల ధర పెరిగింది. అమూల్ రావడం వల్ల పాడి రైతులకు మేలు జరిగింది. ఉద్యోగులందరికీ ఏరియర్స్‌తో 2.73శాతం డీఏకు ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

### మాగుంట రాఘవకు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు



న్యూఢిల్లీ,జూన్7: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారిన నేపథ్యంలో రాఘవకు ఉపశమనం లభించింది. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు రాఘవకు బెయిల్ మంజూరు చేసింది. తన భార్య అనారోగ్యంతో ఉన్నందున బెయిల్ మంజూరీ చేయాలని హైకోర్టును రాఘవ కోరారు. రాఘవ బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టులో బుధవారం విచారణకు వచ్చింది. రాఘవ భార్య హాస్పిటల్ రికార్డులను పరిశీలించిన తరువాత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఫిబ్రవరి 10న రాఘవను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. సౌత్ గ్రూప్‌లో కీలక పాత్రధారిగా రాఘవను ఈడీ పేర్కొంది. ఢిల్లీలో పలు జోన్లకు రాఘవ ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈడీ ఆరోపించింది. కాగా... ఈ కుంభకోణంలో నిందితుడు, అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అప్రూవర్‌గా మారుతానని శరత్ ముందుకు రావడాన్ని ఈడీ కూడా అంగీకరించింది. అయితే.. శరత్ చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారటాన్ని వ్యతిరేకిస్తూ.. ఢిల్లీలోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీ సవాల్ చేస్తోంది. ఈ మేరకు న్యాయ నిపుణులతో ఆప్ నేతలు సంప్రదింపులు చేస్తున్నారు. త్వరలోనే కోర్టులో ఆప్ పిటిషన్ దాఖలు చేయనున్నది.

## హనుమాయమ్మ హత్య కేసు విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు: డీజీపీ ఆదేశం

టంగుటూరు: ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రావివారిపాలెంలో అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న హనుమాయమ్మను ట్రాక్టర్‌తో తొక్కించి దారుణంగా హతమార్చిన ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హనుమాయమ్మ హత్య కేసు విచారణకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాల్సిందిగా జిల్లా ఎస్పీకి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశించారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. హనుమాయమ్మను ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'నీ భర్త తెదేపాలో ఉన్నాడు. ఆ పార్టీ ఎమ్మెల్యే వెంట తిరుగుతున్నాడు. నువ్వేమో అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తున్నావు. మీ ఇద్దరిలో ఎవరో ఒకర్ని చంపే వరకు నేను నిద్రపోను'.. అని రెండు రోజుల కిందట వైకాపా నాయకుడు కొండలరావు హెచ్చరించాడని, ఆయనే ఇంటి వద్ద ఉన్న హనుమాయమ్మ (50)ను ట్రాక్టర్‌తో ఢీకొట్టి హతమార్చాడని మృతురాలి భర్త సవలం సుధాకర్, కుమార్తె మాధురి ఆరోపించారు.

## శరవేగంగా పోలవరం ప్రాజెక్టు పనులు

### తమ హయాంలోనే ప్రాజెక్టును పూర్తి చేస్తాం...
### రైతులకు ఖరీఫ్ లో సాగునీటికి ఇబ్బంది లేదు...
### పులిచింతల ప్రాజెక్టులో 34 టిఎంసిల నీటి నిల్వ...
### ముందస్తు పంటల సాగుకు రైతులు సిద్ధం కండి...
### రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు.



విజయవాడ,జూన్7: ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణా ఈస్ట్రన్ హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సాగునీటిని బుధవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, శాసనసభ్యులు, అధికారులు పూజా కార్యక్రమాలు నిర్వహించి కాలువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ కృష్ణా డెల్టా రైతాంగానికి ఈ ఖరీఫ్ సీజన్లో ముందుగానే సాగునీటిని విడుదల చేస్తున్నామని అన్నారు. కృష్ణా డెల్టాకు కుడి ఎడమవైపు గుంటూరు, కృష్ణా డెల్టాలో 13 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. గతంలో జూన్ నెలాఖరు, జూలై నెలలో సాగునీటిని విడుదల చేసేవారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో రైతులకు ఖరీఫ్ లో ముందుగానే సాగునీరు అందించేందుకు ఇచ్చిన ఆదేశాలతో నెల ముందుగానే పంటలకు సాగు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. గత సంవత్సరం జూన్ 10వ తేదీన నీటిని విడుదల చేశామని గుర్తు చేస్తూ ఈ ఏడాది మూడు రోజులు ముందుగానే సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. ఖరీఫ్ లో సాగునీటిని ముందుగానే అందించడం వల్ల రైతులు మూడు పంటలు పండించుకునేందుకు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. పులిచింతల ప్రాజెక్టులో 34 టీఎంసీల నీటి నిల్వ ఉందని అన్నారు. నీరు సమృద్ధిగా ఉండడంతో పట్టిసీమ నుండి నీటిని తీసుకువచ్చే అవసరం లేదన్నారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురుస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాగార్జున సాగర్ నుండి కూడా నీరు విడుదల అయ్యే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా రైతులు పంటలను సాగు చేసుకోవడంతో మేలు జరుగుతుందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు తొలి దశలో అవసరమయ్యే 12,911.15 కోట్ల రూపాయల వ్యయాన్ని ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించడం శుభ పరిణామం అన్నారు. ప్రాజెక్టు పనులు శరవేయంగా జరుగుతున్నాయని తమ ప్రభుత్వ హయాంలోనే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. రక్షణగా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం మూడవ దశ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా దేవుని దయతో వర్షాలు పుష్కలంగా కురిసి ప్రాజెక్టులలో నీరు సమృద్ధిగా ఉండి జలకళను సంతరించుకున్నాయన్నారు. రైతులకు మేలు జరిగి దిగుబడి అధిక మొత్తంలో రావడంతో మద్దతు ధర లభించి రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.

## వాతావరణ శాఖ చల్లటి కబురు..

### మరో 48 గంటల్లో కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు

ఢిల్లీ: వాతావరణ శాఖ దేశ ప్రజలకు చల్లటి కబురు చెప్పింది. మరో 48 గంట్లలో నైరుతి రుతుపవనాలు కేరళను తాకుతాయని ప్రకటించింది. రుతుపవనాల రాక ఇప్పటికే ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో.. 'బిపోర్‌జాయ్' తుపాను



కారణంగా అది మరింత ఆలస్యం కావొచ్చని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేశారు. కానీ, ఆ అంచనా తప్పింది. దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే ఈ రుతుపవనాల రాక కోసం రైతులు ఎదురు చూస్తుండగా.. బుధవారం భారత వాతావరణ శాఖ ఊరట ఇచ్చే వార్త అందించింది. చల్లని గాలులతో పాటు ఆగ్నేయ అరేబియా సముద్రంతో పాటు లక్షద్వీప్, కేరళ తీరాల ప్రాంతాలలో మేఘాల పెరుగుదల కనిపిస్తోందని వాతావరణ శాఖ తెలిపింది. వాస్తవానికి గతేడాది జూన్ 1నే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకగా.. ఈ ఏడాది ఆ తేదీ నాటికి కనీసం శ్రీలంకను కూడా దాటలేదు. వాతావరణ మార్పుల కారణంగా ఈ సారి రుతుపవనాల రాక ఆలస్యమయ్యింది. తొలుత జూన్ 4 నాటికి తీరం తాకొచ్చని అంచనా వేసినా అది జరగలేదు. బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతో అరేబియా సముద్రంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నట్లు భావించారు.

## అఖిలేష్ యాదవ్‌తో కేజ్రీవాల్ భేటీ

లక్నో: ఢిల్లీలో బ్యూరోక్రాట్ల నియామకం, బదిలీలపై పట్టు కోసం కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ విపక్షాల మద్దతును కూడగడుతున్నారు. ఎస్పీ చీఫ్, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్‌ను బుధవారం కేజ్రీవాల్ కలిశారు. ఈ సమావేశంలో కేజ్రీవాల్ వెంట పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌తో పాటు ఇతర ఆప్ నేతలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా తమ పోరాటానికి కలిసి రావాలని ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్‌ను కేజ్రీవాల్ కోరారు. ఢిల్లీ అధికారాలను నిర్వీర్యం చేసేలా కేంద్రం వ్యవహరిస్తోందని నేతలు పేర్కొన్నారు. ఇక ఢిల్లీ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడించిన కేజ్రీవాల్ ఇప్పటికే తెలంగాణ సీఎం కేసీఆర్‌తో పాటు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలను కలిసి మద్దతు కోరారు. కాగా, అంతకుముందు యోగి ఆదిత్యానాథ్ సారథ్యంలోని యూపీ సర్కార్‌పై ఎస్పీ చీఫ్, మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాషాయ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు గాడితప్పాయని మండిపడ్డారు. రౌడీలు, గూండాలు చెలరేగుతుంటే అల్లరి మూకలను ప్రభుత్వం నియంత్రించలేకపోతోందని దుయ్యబట్టారు.

# సంపాదకీయం

గురువారం 08-06-2023

## పాన్ ఇండియా కథా లోపమేనా

వర్తమానంలో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా హీరోలంతా పలవర్తున్న, కలవరిస్తున్న, దర్శక నిర్మాతలు ప్రచార చిత్రాలలో ఊదరగొడుతున్న పదం 'పాన్ ఇండియా చిత్రం'. మాది పాన్ ఇండియా చిత్రమని చెప్పుకోవడం ఒక సంప్రదాయంగా మారుతున్నది. 'పాన్ ఇండియా' చిత్రం అంటే ఒకేసారి బహు భాషలను లక్ష్యంగా చేసుకోవడం. ఏకకాలంలో ఆయా భాషల్లో విడుదల చేయాలి. అయితే ఇదంతా సులభం కాదు. ఎందుకంటే ప్రతి ఒక్క భాషా చిత్ర పరిశ్రమకు తమదైన 'శైలి' ఉంటుంది. 'ప్రాంతీయత' ఉంటుంది. ఆచార సంప్రదాయాలు ఉంటాయి. విటి నేపథ్యంలో వాటికున్న వైవిధ్యాలు వేరు, విరూపాక్ష, దసరా వంటి సినిమాల కథానేపథ్యం మిగిలిన భాషా చిత్రాలకు నప్పదు. డబ్ చేసుకోవడం వేరు. మలయాళం, తమిళ, కన్నడ వంటి చిత్ర పరిశ్రమలు తమ ప్రాంతీయతకు అనుగుణంగా కథలను వ్రాసుకుని సినిమాలుగా మారుస్తాయి. ఉదాహరణకు 'కాంతారా'. అదే విధంగా తెలుగు సినిమా విరూపాక్ష, విటిని ఏ దృష్టి కోణంలో 'పాన్ ఇండియా' చిత్రాలుగా వర్గీకరించాలనేది ప్రచార ఉబలాటం కోసం వినియోగించుకున్నప్పటికీ, తదుపరి కాలంలో మలయాళీ, హిందీ, తెలుగు భాషల చిత్రాల నేపథ్యాలకు పొసగవు. ఒక్కసారి సింహావలోకనం చేసుకుంటే గతంలో విడుదలైన రాధేశ్యామ్, లైగర్, శాకుంతలం, యశోద వంటి సినిమాలు నిర్మాత, దర్శకులనే కాకుండా ఆయా చిత్రాల హీరోలను, ప్రేక్షకులను కూడా నిరాశపరచాయి. దసరా, విరూపాక్ష వంటి చిత్రాలు బహుభాషా చిత్రాలుగా ప్రకటనలు గుప్పించినా తెలుగులో తప్పా మిగిలిన భాషలో నిరాశనే మూటగట్టుకున్నాయి. మేజర్, కార్తికేయ-2 చిత్రాలు మాత్రం జాతీయస్థాయిలో తమ స్టామినాను నిరూపించుకొన్నాయి. మిగిలిన చిత్రాలతో విజయవంతమైన చిత్రాలను పోల్చిచూస్తే ఫలితాల్లో తేడా ఎక్కడుంది అనేది స్పష్టంగానే కనిపిస్తుంది. కనుకనే విరూపాక్ష, దసరా, ఏంజెల్, రావణాసుర, దాస్ కా దమ్కి వంటి చిత్రాలను మిగిలిన భాషలలో విడుదల చేసినా అనుకున్న ఫలితాలను ఇవ్వలేకపోయాయి. మరో కొత్త సంప్రదాయాన్ని మన ముందుకు తీసుకువస్తున్నారు మన దర్శక నిర్మాతలు. అదేటంటే, మన తెలుగులో విజయవంతమైన చిత్రాలను తరువాత మిగిలిన భాషలలో విడుదల చేస్తున్నారు. ఇలా ఇంట గెలిచి రచ్చ గెలవాలన్నా సరే ఫలితం మాత్రం నిరాశపరుస్తుంది. 'పాన్ ఇండియా' చిత్రమంటే గ్రాఫిక్స్, భారీ సెట్టింగ్స్, విదేశాలలో చిత్రీకరణ, వివిధ భాషలకు చెందిన గొప్ప గొప్ప నటులు వంటి హంగులు అనుకుంటున్నారు తప్పా, సినిమాకు ప్రధానమైన కథ అవసరమని ఎవరూ ఊహించలేకపోతున్నారు. కొన్ని చిత్రాల్లో సాంకేతిక హంగులన్నీ ఉంటాయి కానీ కథ ఉండదు. సూపర్ స్టార్స్, మెగాస్టార్ ఇలా రకరకాలైన స్టార్స్ తమ పరిధిలో చేతులు పెడుతూ చిత్రం అపజయానికి తమదైన సహాయం చేస్తున్నారు. అందరూ ఇలా ఉంటారని కాదు. కానీ ప్రేక్షకులను మెప్పించటం కోసం కొత్తగా వస్తున్న యువదర్శకుల సృజనలో జోక్యం చేసుకుంటున్నారు. అటువంటి పాన్ ఇండియా చిత్రాలు సోదిలోకి కూడా లేకుండా పోతున్నాయి. సొంత బ్యానర్‌లో తీసుకున్న కాకలు తీరిన అనుభవం ఉన్న నిర్మాతలు కూడా మునిగిపోతున్నారు. క్రమంగా దర్శక, నిర్మాత, నటీనటులకు 'పాన్ ఇండియా' వాస్తవాలు తెలుస్తున్నాయి. ఇంట గెలిచే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, రామ్, రవితేజ తదితరులంతా 'పాన్ ఇండియా' చిత్రాల నిర్మాణంలోఉన్నారు. విరంతా గతకాలపు చేదు అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటారా? లేదా? ముందుగా తెలుగు ప్రేక్షకులను మంచి కథలతో మెప్పించి విజయం సాధించాక మిగిలిన భాషల వైపు చూస్తారా? లేదా?అనేదికాలం చెప్పాలి. ఏది ఏమైనా కథను కాదని కేవలం హంగులద్ది నటీనటులను ఏరి కోరి, శ్రమకోర్చి తెచ్చి 'పాన్ ఇండియా' చిత్రాలను నిర్మిస్తే నిరాశపూరిత ఫలితాలు పునరావృతం కాక తప్పదు అనేది వాస్తవం. సినిమా నిర్మాణం అంటే కోట్లాది రూపాయలు ఖర్చు మాత్రమే కాదు. మానవ వనరు శ్రమ కూడా. ఒక సినిమా విజయవంతం అయితే లైట్ బాయ్ నుంచి హీరో వరకు మరో చిత్రం లభిస్తుంది. ఉపాధికి అవకాశం ఉంటుంది. గొప్ప గొప్ప హీరోలకు 'పాన్ ఇండియా' ఫలితాలు ఏమి చేయలేకపోవచ్చు. కానీ ఆ సినిమా నిర్మాణం వెనక పనిచేసే కొన్ని వందల మంది కార్మికులతో పాటు సదరు నిర్మాత గాలి కొట్టుకుపోతాడు. వారిపై జాలిపడేవారు కూడా ఉండరు. దర్శక నిర్మాతలు 'పాన్ ఇండియా' సినిమాకు ముందుగా 'పాన్ ఇండియా' స్థాయి కలిగిన కథ అవసరమని గుర్తించాలి.

# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు



### బిజెపి కిందకు..కాంగ్రెస్ మరింత పైపైకి
### కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తోన్న సిఎం కెసిఆర్

హైదరాబాద్,జూన్7: తెలంగాణ రాజకీయాల్లో ఎప్పుడేం జరుగుతుందో ఊహకందని పరిస్థితి కనిపిస్తోంది. కర్నాటక ఎన్నికల ఫలితాలు బిజెపిపై ఎలా ఉన్నా తెలంగాణపై మాత్రం ప్రభావం చూపబోతున్నాయి. ఇంతకాలం ఇక్కడ దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు పిల్లిమొగ్గలు వేస్తోంది. అలాగే బిజెపిలోకి చేరాలనుకున్న వారు కూడా వెనకడుగు వేస్తున్నారు. ఇందుకు గత కొన్నిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో చోటుచేసుకున్న పరిణామాలే చక్కటి ఉదాహరణ. ఇదే ఇప్పుడు కెసిఆర్ కూడా తన రాజకీయ ఎజెండాగా పెట్టుకున్నారు. బిజెపిని తిట్టి నోరు పడేసుకునే బదులు కాంగ్రెస్‌ను టార్గెట్ చేయడం ద్వారా తన గెలుపును సునాయాసం చేసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటి వరకు బీజేపీపై కేసీఆర్ ఒక్కసారిగా యూటర్న్ తీసుకున్నారు. అసలు బీఆర్ఎస్‌కు బీజేపీ బద్ధ శత్రువే కాదు..అసలుసిసలైన శత్రువు కాంగ్రెస్సే అన్నట్లుగా కెసిఆర్ తన పంథాను మార్చేవారు. నిర్మల్, నాగర్‌కర్నూలు సభల్లో ఆయన కేవలం కాంగ్రెస్‌పైనే విమర్శలు ఎక్కుపెట్టారు. జాతీయ రాజకీయాలపైనా తన దృష్టిని తగ్గించారు. ముందు తెలంగాణలో గెలవాలన్న సంకల్పంతో ఉన్నారు. తెలంగాణలో టీడీపీ-బీజేపీ పొత్తు దాదాపు ఖాయమైందని.. ఇక అధికారిక ప్రకటన మాత్రమే మిగిలిందన్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇవేవీ కెసిఆర్ పట్టించుకోవడం లేదు. బీజేపీని పూర్తిగా పక్కనెట్టేసి కాంగ్రెస్‌ను కేసీఆర్ టార్గెట్ చేయడం చూస్తుంటే.. బిజెపిని కాగితపు పులిగా చూస్తున్నారు. కర్నాటక తరవాత దాని పని అయిపోయిందన్న భావనకు అందరూ వచ్చినట్లే కెసిఆర్ కూడా వచ్చారని అనుకోవాలి. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్-కాంగ్రెస్ మధ్యే ప్రధాన పోటీ అని కేసీఆర్ పార్టీ శ్రేణులకు కూడా సంకేతాలు ఇచ్చారని అనుకోవాల్సిందే. కేసీఆర్ నిర్మల్ సభలో మాట్లాడిన ప్రసంగాన్ని, తాజాగా మంగళవారం నాగర్ కర్నూలు సభలో మాట్లాడిని మాటలు ఒక్కలాగే ఉన్నాయి. వాస్తవానికి.. కర్ణాటక ఎన్నికల్లో కాషాయ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలాకా సీన్ మొత్తం మారిపోయింది. ఎవరూ కలలో కూడా ఊహించని రీతిలో కాంగ్రెస్ గెలవడమే కాదు.. సీట్లు కూడా దక్కించుకుంది. దీంతో అప్పటి వరకూ దక్షిణాదిన పాగా వేయాలని.. కర్ణాటక తర్వాత తెలంగాణనే టార్గెట్ అని.. అదిగో అధికారంలోకి వచ్చేస్తున్నాం.. ఇదిగో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేస్తున్నాం అని రాష్ట్ర కమలనాథులు హంగామా చేశారు. ఈ క్రమంలో కొత్త రాష్ట్రాల్లో సంగతి దేవుడెరుగు.. ముందు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మరోసారి పార్టీని గెలిపించుకుంటే చాలన్న పట్టుదలలో బిజెపి అగ్రనేతలు ఉన్నారు. దీంతో బీజేపీ ఒక్కసారిగా డీలా పడిపోయింది. ఈ క్రమంలోనే కేసీఆర్ కూడా కాషాయ పార్టీ పని అయిపోయింద ని ఇక బీజేపీని పట్టించుకోవాల్సిన అవసరమే లేదని భావించారని అనుకోవాలి. ఇక కాంగ్రెస్ విషయాని కొస్తే.. కర్ణాటక ఎన్నికల ముందు వరకూ కొన ప్రాణాలతో కొట్టుకుంటున్న పార్టీ ఈ గెలుపుతో ఒక్కసారిగా ఊపిరి పీల్చుకుంది. తగ్గేదేలు అన్నట్లుగా కాంగ్రెస్ దూసుకెళ్తోంది. ఆ ఫలితాలే తెలంగాణలో కూడా రిపీట్ అవుతాయని కాంగ్రెస్ నేతలు ధీమాతో ఉన్నారు. తెలంగాణలో బీజేపీని తుడిచిపెట్టేస్తామని.. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్, కాషాయ పార్టీలను ఓడిస్తామని రాహుల్ గాంధీ చాలెంజ్ చేసి మరీ చెబుతున్నారు. అంతేకాదు.. రానున్న ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని లెక్కలేసి మరీ రాహుల్ చెప్పుకొస్తున్నారు. అలాగే గెలుపుపై రోజురోజుకూ కాంగ్రెస్ అధిష్టానంలో భరోసా పెరుగుతున్నది. జాతీయ రాజకీయాలు, ప్రత్యామ్నాయ కూటమిని పక్క పెట్టి కెసిఆర్ కూడా తెలంగాణలో మరోమారు అధికారం కోసం వ్యూహాలు పన్నుతున్నారు. ఎన్నికల ముందు ఎలా ఉంటుందో ఉహించలేం. ఇప్పటికైతే కాషాయ కండువా కప్పుకోవడానికి నేతలు విముఖత చూపుతున్నారు. కన్నడనాట గెలుపుతో అధికారంలోకి వచ్చేస్తున్నామని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది.. హస్తం పార్టీని తక్కువ అంచనా వేసే పరిస్థితి కూడా లేదు. మునుపటితో పోలిస్తే చాలా బలపడిందన్నది మాత్రం గుర్తుంచుకోవాల్సిందే.

## యాదాద్రి వద్ద ట్రాఫిక్ పోలీసుల వేధింపులు

### చలాన్ల పేరుతో భయపెడుతున్న తీరు సరికాదు
### రాచకొండ కమిషనర్‌కు విహెచ్‌పి నేతల ఫిర్యాదు

యాదాద్రి,జూన్7: దేవాలయాల వద్ద ట్రాఫిక్ పోలీసుల వేధింపులు ఆపాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. సోమవారం ఉదయం రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ షింగ్ చౌహాన్‌ను విశ్వహిందూ పరిషత్ నేతలు కలిశారు. రాచకొండ కమిషనర్ పరిధిలో గల దేవాలయాల అన్నింటి దగ్గర ట్రాఫిక్ పోలీసుల వేధింపులు మానుకోవాలని వినతి చేశారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాలతో పాటు గుట్టకు వెళ్లే రహదారిలో భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. పొల్యూషన్, పెండింగ్ చలాన్లు చెల్లించాల్సిందేనని పోలీసులు హుకుం జారీ చేస్తున్నారని మండిపడ్డారు. 'నిరంతరం మేము రోడ్డుపైనే సంచరిస్తుంటాము.. మరో సందర్భంలో కడతాము' అని చెబుతున్నా భక్తులను పోలీసులు కదలనివ్వడం లేదన్నారు. దీంతో దేవాలయాలకు వెళ్లాలంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని మండిపడ్డారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను విశ్వహిందూ పరిషత్ నేతలు కోరారు. అనంతరం వీహెచ్‌పీ నేతలు మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత పవిత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులపై చలాన్ల పేరుతో విరుచుకుపడటం ముమ్మాటికి హిందూ ద్రోహమే అని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేవాలయం దగ్గరైనా చలాన్ల పేరుతో వేధింపులకు గురి చేస్తే విశ్వహిందూ పరిషత్ అక్కడికి చేరుకుంటుందని తెలిపారు. రోడ్డుకు ఇరు పక్కన ఎవరికి ఇబ్బంది లేకుండా వాహనాలు నిలిపినా కూడా ఉద్దేశపూర్వకంగా ఫోటోలు తీస్తూ చలాన్ విధిస్తున్నారని మండిపడ్డారు. అలాంటి పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రాఫిక్ చలాన్‌ల పేరుతో భక్తులను వేధిస్తే తగిన రీతిలో జవాబిస్తామని హెచ్చరించారు. హిందూవేతరులు ఫుట్‌పాతులతో మొదలుకొని ప్రధాన రోడ్డులను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నా కూడా పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. ట్రాఫిక్ ఇబ్బందులను గురిచేస్తున్న వారిని వెంటనే రోడ్లపై తొలగించాలని డిమాండ్ చేశారు. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పండరీనాథ్, సహకార్యదర్శి భానుప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగదీశ్వర్, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, నాయకులు కిషోర్, చైతన్య తదితరులు కమిషనర్‌ను కలిసినవారిలో ఉన్నారు.

## బెంగళూరులో తెలంగాణ యువతి హత్య

### సహజీవనం చేస్తున్న ఆకాంక్ష దారుణ హత్య
### హంతకుడు అర్పిత్ కోసం పోలీసుల గాలింపు

బెంగళూరు,జూన్7(: బెంగళూరులో తెలంగాణకు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆకాంక్ష (23) దారుణ హత్యకు గురైంది.మంగళవారం ఆమె రూమ్‌మేట్ అపార్ట్‌మెంట్‌కు తిరిగి రావడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఘటనా స్థలానికి వచ్చిన బెంగళూరులోని జీవన్ భీమా నగర్ పోలీసులు హత్య కేసుగా నమోదు చేశారు. నిందితుడిని ఢిల్లీకి చెందిన అర్పిత్‌గా గుర్తించారు. అర్పిత్ గ్లోబల్ ఎడ్-టెక్ కంపెనీ బైజూస్‌లో పనిచేస్తున్నాడని..అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు. నాలుగేళ్ల క్రితం బైజూస్‌లో పనిచేస్తున్నప్పుడు ఆకాంక్ష, అర్పిత్‌లు కలిశారని పోలీసులు తెలిపారు.. అర్పిత్, ఆకాంక్ష చాలా రోజులు సహజీవనం చేశారని చెప్పారు. ఇటీవలే వారు వేర్వేరుగా ఉండాలని నిర్ణయించుకున్నారని.. దీనికి అర్పిత్ ఒప్పుకోకపోవడంతో కొన్ని రోజుల నుంచి ఇద్దరి మధ్య గొడవ జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.జూన్ 5న బెంగళూరులోని ఆకాంక్ష ఎ÷-లాట్ కు వెళ్లిన అర్పిత్ కు ఆకాంక్షకు మధ్య వాగ్వాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. అర్పిత్ ఆకాంక్షను చున్నితో గొంతు నులిమి చంపాడని.. ఆత్మహత్యగా చూపించే ప్రయత్నంలో అర్పిత్ ఆమె మృతదేహాన్ని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసేందుకు ప్రయత్నించాడని తెలిపారు. తన ప్రయత్నంలో విఫలమవడంతో అర్పిత్ ఆకాంక్ష మృతదేహాన్ని నేలపై వదిలి.. అపార్ట్‌మెంట్ తలుపుకు తాళం వేసి సంఘటనా స్థలం నుండి పారిపోయాడని పోలీసులు వెల్లడించారు. అర్పిత్ ఆచూకీ కోసం నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు అదనపు పోలీస్ కమిషనర్ (ఈస్ట్) ఎం చంద్ర శేఖర్ తెలిపారు.

## తిరుమల బాలాజి మహారాష్ట్ర వాసులను ఆశీర్వదించడానికి వచ్చారు

### మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే
### - తిరుమల ఆలయ తరహాలోనే నవీ ముంబైలో శ్రీ బాలాజి ఆలయం
### టీటీడీ ఛైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి
### - దివ్య కార్యంలో భాగం కావడం నా అదృష్టం
### రేమండ్స్ గ్రూప్ సీఎండీ గౌతమ్ హరి సింఘానియా
### ముంబై లో శ్రీ బాలాజి ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ

తిరుపతి మహారాష్ట్ర ప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల బాలాజి నవీ ముంబై లో కొలువుదీర బోతున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే సంతోషం వ్యక్తం చేశారు. నవీ ముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో శ్రీవేంకటేశ్వర (బాలాజి ) ఆలయ నిర్మాణానికి బుధవారం శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేతో పాటు, డెప్యూటీ సిఎం దేవేందర్ ఫడ్నవీస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి షిండే ఆలయ విశేషాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. అనంతరం సిఎం "వెంకటరమణ గోవిందా" అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. నవీ ముంబైలో తిరుపతి బాలాజి మందిర నిర్మాణానికి శంఖు స్థాపన జరిగిన ఈ రోజు మహారాష్ట్రకు మరపురాని రోజు అన్నారు. తిరుమలలో బాలాజిని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదన్నారు. రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీ బాలాజి (వేంకటేశ్వరుని) దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించబోతోందని చెప్పారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్ల పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతోందన్నారు. ఈ పనులన్నీ శ్రీ బాలాజి ఆశీర్వాదంతో జరుగుతున్నాయన్నారు. నవీ ముంబైలోని శ్రీ బాలాజి ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సిఎం చెప్పారు. టీటీడీ బోర్డు చైర్మన్, సభ్యులు, అధికారులు, దాతలు, మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులతో పాటు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, మహారాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ అయిన బాలాజి ఆలయాన్ని తిరుమల ఆలయం తరహాలో నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి సూచించారన్నారు. ఇందుకు అవసరమైన ఆలయ నిర్మాణ ప్రణాళిక సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు . ఆలయ నిర్మాణం ఖర్చు మొత్తం భరించడానికి రేమండ్ గ్రూప్ సిఎండి గౌతమ్ హరి సింఘానియా ముందుకు వచ్చారని వివరించారు. రెండేళ్ళలో ఆలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామని చెప్పారు. గౌతమ్ సింఘానియా మాట్లాడుతూ, ఇది తనకు చాలా సంతోషకరమైన రోజని చెప్పారు. తాను ఐదు దశాబ్దాలుగా తిరుమల బాలాజిని దర్శిస్తున్నానని చెప్పారు. ముంబైలో శ్రీ బాలాజి ఆలయాన్ని నిర్మించే అదృష్టం స్వామి తనకు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆలయం మహారాష్ట్ర ప్రజలకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందం పంచుతుందని ఆయన చెప్పారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. టీటీడీ ఈవో ఎవి ధర్మా రెడ్డి, బోర్డు సభ్యులు మిలింద్ నర్వేకర్ , అమోల్ కాలే, రాజేష్ శర్మ, సౌరభ్ బోరా, సిడ్కో విసి డాక్టర్ సంజయ్ ముఖర్జీ, టీటీడీ ఎస్ఈ జగదీశ్వర్ రెడ్డి తో పాటు మహారాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పలువురు టీటీడీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నగరంలో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

### ట్రాఫిక్ జామ్‌తో వాహనాదరుల ఇక్కట్లు

హైదరాబాద్,జూన్7: నగరంనడి బొడ్డున మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్ రూట్లో ట్రాఫిక్ జాం అయ్యింది. బుధవారం ఉదయం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తా పడటంతో.. ట్యాంకర్ లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోతున్నాయి. దీంతో వాహనాలు అన్నీ రోడ్డుకు పక్కగా.. వెళుతుండటంతో.. ట్రాఫిక్ మొత్తం జాం అయ్యింది. ఉదయం ఆఫీసులకు వెళ్లే సమయం కావటంతో.. ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్డు ఎక్కటంతో.. ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతం ట్రాఫిక్ జాం అయ్యింది. మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం ? గచ్చిబౌలి రూట్లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. రెండు గంటలుగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పోలీసులు రంగంలోకి దిగినా పరిస్థితిలో మార్పు లేదు. రోడ్డుపై పడిన ఆయిల్ పై ఇసుక, మట్టి వేస్తున్నారు. అయినా వాహనాలు జారుతుండటంతో.. నిదానంగా సాగుతున్నాయి. సహజంగా ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఉంటుంది. అలాంటి రూట్లో ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడటంతో.. ట్రాఫిక్ జాం అయిపోయింది. ఉదయం 8, 9 గంటలకు ఇళ్ల నుంచి బయలుదేరిన వాహనదారులు.. 11 గంటల వరకు ఆఫీసులకు చేరుకోలేదు.

## శ్రీవారి అర్చన సేవలో ఆదిపురుష్ మూవీ టీం

తిరుమల తిరుమల శ్రీవారిని ఆదిపురుష్ మూవీ టీం దర్శించుకుంది.. బుధవారం వేకువజామున శ్రీనివాసుడి అర్చన సేవలో ఆదిపురుష్ చిత్ర హీరోయిన్ కృతి సనన్, దర్శకుడు ఓం రౌత్, సంగీత దర్శకుడు అజయ్ ఆతుల్ కలిసి శ్రీనివాసుడి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందారు.. దర్శనంతరం వీరికి రంగనాయకుల మండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనం పలకగా, ఆలయ అధికారులు స్వామి వారి వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చినా ఆదిపురుష్ చిత్రం దర్శకుడు ఓం రౌత్ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడం ద్వారా మాటల్లో చెప్పలేని అనుభూతి కలిగిందన్నారు.. స్వామి వారిని దర్శించుకోవడం ద్వారా మంత్ర ముగ్ధుడునయ్యానని దర్శకుడు ఓం రౌత్ తెలిపారు..

# ఏపీలో పొలిటికల్ హీట్

విజయవాడ, జూన్ 7, ఏపీలో పొలిటికల్ హీటు పెరుగుతోంది. ఎన్నికలకు పది నెలల ముందుగానే జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన ప్రచార రథానికి పని పెట్టారు. వారాహిపై ఏపీ వ్యాప్త పర్యటనకు తేదీ ఖరారు చేశారు. జూన్ పద్నాలుగో తేదీన వారాహి రోడ్డెక్కబోతోంది. తనకు కలిసి వచ్చే సామాజిక సమాకరణాలు, అవకాశాలున్నయని భావిస్తున్నందు వల్లే ఉభయ గోదావరి జిల్లాల్లోనే పవన్ కల్యాణ్ తొలి విడత పర్యటనకు దిగుతున్నారు. అన్నవరం సత్యదేవుని సన్నిధిలో పూజాధికాలు నిర్వహించిన తర్వాత తుని నుంచి వారాహిపై ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాలని జనసేనాని తీర్మానించారు. రొటీన్ ప్రచారంలా కాకుండా ప్రజలతో మమేకమవుతూ, సాయంత్రాలు స్ట్రీట్ మిటింగుల్లో మాట్లాడుతూ.. అడపాదడపా బహిరంగ సభలను నిర్వహించేలా వారాహి యాత్రను ఖరారు చేశారు. దానికి అనుగుణంగా యాత్రకు ఇంఛార్జీలను నియమించారు. ఇంత ముందుగానే పవన్ కల్యాణ్ ప్రచారాన్ని ప్రారంభించడం వెనుక రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో విస్తృతంగా.. విడతల వారీగా పర్యటించాలన్నది ఒక కారణంగా భావిస్తుండగా.. రెండోది ఏపీలో ముందస్తు ఊహాగానాలు బలంగా వినిపించడమని తెలుస్తోంది. ఇటీవల కాలంలో ఏపీలో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలు రావచ్చన్న వార్తలు ఓ మోస్తరుగానే వస్తున్నాయి. జగన్ మదిలో ముందస్తు యోచన వుందని, దాని ప్రకారం 2023 నవంబర్, డిసెంబర్ నెలల్లో జరిగే అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతోపాటే ఏపీకి అసెంబ్లీకి ఎన్నికలు జరిపితే తమకు అనుకూలంగా ఫలితం వచ్చే అవకాశం వుంటుందని ఆయన భావిస్తున్నారని చెప్పుకుంటున్నారు. సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారు ముందస్తు యోచన లేనే లేదని కాస్త గట్టిగానే చెబుతున్నా.. ఈ ఊహాగానాలు మాత్రం ఆగడం లేదు. ఒక వేళ సీఎం జగన్ ముందస్తు ఎన్నికలకు వెళ్ళాలని భావిస్తే దానికి అనుగుణంగా తమ పార్టీ సిద్దంగా వుండాలని భావించడం వల్లనే పవన్ కల్యాణ్ జూన్ నెలలోనే ప్రచార పర్వానికి శ్రీకారం చుడుతున్నారని కొందరు విశ్లేషిస్తున్నారు. కొంత కాలంగా పవన్ కల్యాణ్ ఏపీలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న అంశాన్ని పదే పదే చెబుతున్నారు. దానికి అనుగుణంగా జనసేన, టీడీపీ, బీజేపీలు కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటే వైసీపీని ఇంటికి పంపవచ్చన్నది జనసేనాని వ్యూహమని తెలిసిపోతూనే వుంది. తాను బలిపశువు కాబోనంటూనే సీట్ల సర్దుబాటుపై నిక్కచ్చిగా బలాబలాలను



పరిగణనలోకి తీసుకోవాలన్న అభిమతాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014 నాటి అలయెన్స్ రిపీట్ అయితే జగన్‌ను నిలువరించవచ్చని ఆయన భావిస్తున్నారు. అయితే 2014లో జనసేన పార్టీ.. బీజేపీ-టీడీపీ కూటమికి మద్దతు ప్రకటించి, ఎన్నికల్లో పోటీకి దూరంగా వుంది. ఆ తర్వాత 2019 నాటికి ఏపీలో రాజకీయ సమికరణాలు మారిపోయాయి. జనసేన అటు టీడీపీకి, ఇటు బీజేపీకి దూరం జరిగి, వామపక్షాలతో కలిసి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొని చతికిలా పడింది. జనసేనాని పవన్ కల్యాణ్ రెండు నియోజకవర్గాలలో పోటీ చేసినా ఒక్కచోట గెలువలేకపోయారు. మొత్తమ్మీద ఒకే ఒక ఎమ్మెల్యేను జనసేన గెలిపించుకోగలిగింది. ఆ గెలిచిన రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ కూడా జనసేనలో ఎంతో కాలం వుండలేదు. అధికార పార్టీలో దాదాపు చేరిపోయారు. ఇలా ఒక్క ఎమ్మెల్యే కూడా లేని జనసేన పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కుంభస్థలాన్ని కొట్టే భారీ లక్ష్యాన్ని పెట్టుకున్నారు. అయితే ప్రస్తుతం కనబరుస్తున్న దూకుడు పవన్ కల్యాణ్‌లో సీట్ల సర్దుబాటు నాటికి వుంటుందా లేదా అన్న ఆసక్తి రేపుతోంది. సీట్ల బేరసారాల్లో చాణక్యనీతిని ప్రదర్శించే చంద్రబాబుతో సమాలోచనలంటే ఆషామాషీ కాదు. 2014 ఎన్నికల్లో మోదీ చరిష్మాను చూపడం ద్వారా 35 సీట్లు పొందాలని భావించిన బీజేపీని చంద్రబాబు కేవలం 16 సీట్లకు పరిమితం చేశారు. గెలిచిన తర్వాత నాలుగు మంత్రి పదవులు ఆశిస్తే కేవలం రెండిచ్చి ఇక చాలని కమలనాథులకు చెప్పేశారు చంద్రబాబు. అలాంటిది ప్రస్తుత అసెంబ్లీలో ఒక్కరంటే ఒక్క ఎమ్మెల్యే లేని జనసేనకు చంద్రబాబు ఎన్ని సీట్లు కేటాయిస్తారనేది ఆసక్తి రేపే అంశమే. అకస్మాత్తుగా ఢిల్లీ వెళ్ళి.. చాన్నాళ్ళుగా కలవలేకపోయిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. ఈ పరిణామం రాజకీయ పక్షాలకు ఒకింత షాకిచ్చిందేనని చెప్పాలి. గత నెలలో పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్ళి, బీజేపీ నేతలతో భేటీ అయ్యారు. చంద్రబాబుతో కలిసి మూడు పార్టీలు మూకుమ్మడిగా ఎన్నికలకు వెళ్ళాల్సిన అవసరాన్ని ఆయన కమలం పార్టీ అధినాయకత్వానికి విడమరిచి చెప్పినట్లున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబుతో భేటీకి బీజేపీ అగ్రనేతలు సిద్దపడినట్లు తెలుస్తోంది. చంద్రబాబు, అమిత్ షా, నడ్డాల భేటీ సారాంశంపై ప్రస్తుతం ఇరు పార్టీలు గుంభనంగానే వ్యవహరిస్తున్నప్పటికీ పార్టీ శ్రేణులతో తాను జరిపిన టెలికాన్ఫరెన్సులో చంద్రబాబు క్లూ ఇచ్చేశారు. ఏపీలో మూడు పార్టీల కూటమికి అడుగులు పడుతున్నాయని సంకేతాల్నిచ్చారు. అయితే, బీజేపీ అధినాయకత్వానికి చంద్రబాబు తెలంగాణ, ఏపీలలో పొత్తు ప్రతిపాదన చేస్తే.. తెలంగాణ బీజేపీ నేతలు మాత్రం టీడీపీతో ఎలాంటి పొత్తు ఉండబోదని చెబుతున్నారు. తెలంగాణలో ఎలా వున్నా ఏపీలో పొత్తు కోసమే ఎక్కువగా జనసేన, టీడీపీ తాపత్రయపడుతున్నట్లు తెలుస్తోంది. అదేసమయంలో తెలంగాణలోను ఈసారి పోటీకి దిగబోతున్నామని పలు సందర్భాలలో టీడీపీ, జనసేన నేతలు ప్రకటించారు. సో.. ఏపీ మాదిరిగానే తెలంగాణలోను మూడు పార్టీలు కలిసే అవకాశాలు లేకపోలేదు. కర్నాటక ప్రయోగం విఫలం కావడంతో తెలంగాణలో అప్రమత్తంగా వుండాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తూ వుండవచ్చు. ఎంత కాదన్నా తెలంగాణలో టీడీపీకి 15 నుంచి 18 సీట్లలో ఇప్పటికీ ఓటుబ్యాంకు వుంది. ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ సిటీలోని కొన్ని నియోజకవర్గాలలో టీడీపీ అభిమానులున్నారు. అదేసమయంలో పవన్ కల్యాణ్ అభిమానులు తెలంగాణలో కోట్ల సంఖ్యలో వున్నారు. వీరిని కలుపుకుని పోవాలని బీజేపీ అధినాయకత్వం భావిస్తే టీడీపీ, జనసేనతో తెలంగాణలోను పొత్తు పొడిచే అవకాశాలున్నాయి. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవడం వల్లనే ఏపీలో ప్రచార పర్వాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని జనసేనాని నిర్ణయించి వుండవచ్చు. విడతల వారీగా తన వారాహి పయనాన్ని నిర్వహిస్తూనే పొత్తుల చర్చల్లో పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించుకోవాలన్నది పవన్ కల్యాణ్ ఆలోచన కావచ్చని తెలుస్తోంది.

## స్ట్రాటజీలతో పార్టీలు పక్కా ప్లాన్

విజయవాడ, జూన్ 7, (న్యూస్ పల్స్)అసెంబ్లీ ఎన్నికలు.. ఆంధ్రప్రదేశ్‌లో కంటే ముందు తెలంగాణ జరగాల్సి ఉంది. ఈ సమయంలో తెలంగాణలో రాజకీయాలు దుమ్ము రేపాలి.. కానీ విచిత్రంగా ఏపీలో హాట్ హాట్‌గా రాజకీయాలు సాగుతున్నాయి. ఎండాకాలంలో మరింత హీట్ పుట్టిస్తున్నాయి. వైసీపీ, టీడీపీలు తమ తమ వ్యూహాలను మార్చుతున్నాయి. ప్రజలను ఆకర్షించేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. మరో 10 నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వచ్చినా.. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికల జరిగినా.. ఈ మధ్య కాలంలో ఆయా పార్టీల అధినేతలు పూర్తిస్థాయిలో ప్రజల్లో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. తమ తమ హామిలు, మేనిఫెస్టోలతో జనాల్లోకి మరింత లోతుగా వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇప్పటికే రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోను ప్రకటించారు. ఈ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అటు చంద్రబాబు కూడా పక్కా ప్లాన్‌తో జిల్లాల వారీగా లేదంటే మండలాల వారీగా యాత్రలు చేసి ప్రజల్లోకి వెళ్లాలి అనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నారని సమాచారం. ఎన్నికల్లో గెలుపుకు ఇది కీలక సమయం కావడంతో వైసీపీ అధినేత జగన్ కూడా ప్రజల్లో ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ప్రకటించిన ఉచితాలవైపు ప్రజలు మళ్లకుండా వైసీపీ తన వ్యూహాలు రచిస్తోంది. వచ్చే ఎన్నికలకు సంబంధించి ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలని వైసీపీ అధినాయకత్వం.. పార్టీ నేతలకు, శ్రేణులకు చెబుతూ వస్తోంది. ఇప్పటికే ప్రజా ప్రతినిధులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ప్రతీ కుటుంబాన్ని కలిసి వస్తున్నారు. టీడీపీ మినీ మేనిఫెస్టోని ఎండగడుతూ వైసీపీ వ్యూహాత్మక ఆలోచన దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ప్రజలను పూర్తి స్థాయిలో తన వైపు తిప్పుకునే ప్రయత్నాలు మరింత ఎక్కువగా చేస్తోంది. మరీ ప్రజలు ఎన్నికల్లో ఎవరి వైపు మొగ్గుతారనేది చూడాల్సి ఉంది. వైసీపీ ఇప్పటికే ఇస్తున్న పథకాలు చూసి వైసీపీ వైపే ఉంటారా?.. చంద్రబాబు ఇస్తానంటున్న పథకాలను చూసి టీడీపీ వైపు మొగ్గుతారా? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. కాగా వైసీపీ ప్రజల్లోకి వెళ్లేందుకు మరో రెండ్రోజుల్లో మాస్టర్ ప్లాన్ ప్రకటించే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు.

## నర్సింగ్ కాలేజీలో గలీజు పనులు

విజయవాడ, జూన్ 7, (న్యూస్ పల్స్) అతనో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్. విద్యార్థులు విద్యతో పాటు మంచి బుద్ధులు నేర్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన అతడే వంకర బుద్ధి చూపించాడు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఒళ్లంతా తడుముతూ వారిని వేధింపులకు గురి చేశాడని విద్యార్థులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ధర్నాకి దిగాయి. ఎన్టీఆర్ జిల్లా అజిత్ సింగ్ నగర్ లో ని నవోదయ నర్సింగ్ కళాశాలను నిర్వహిస్తున్నారు. గత ఆరేళ్లుగా సాగుతున్న ఈ కళాశాలకు ప్రిన్సిపాల్, ఛైర్మన్ గా రవింద్రా రెడ్డి వ్యవహరిస్తున్నారు. అయితే ఈ కాలేజీలో రాజమండ్రి, అల్లూరి సీతారామారాజ్, తెలంగాణలోని భద్రాచలం జిల్లాలకు చెందిన పలువురు విద్యార్థినులు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం స్టాఫ్ నర్స్ కోర్సులు అభ్యసిస్తున్నారు. అయితే వేసవి కాలం కావడంతో సెలువులు ఉన్నప్పటికీ.. గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులు అక్కడే హాస్టల్ లోనే ఉంటూ చదువుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఓ విద్యార్థిని ఈ సంవత్సరం జనవరిలో కాలేజీలో జాయిన్ అయింది. అయితే కొన్ని వారాల కిందట ఆ విద్యార్థి తల్లిదండ్రులకు ఫోన్ చేసి తాను ఆ కాలేజీలో చదవనని చెప్పి.. ఇంటికి వచ్చేస్తానని వివరించింది. అయితే ఎప్పుడూ అలా చెప్పని కూతురు ఒక్కసారిగా కాలేజీ మారుతానని చెప్పడంతో.. తల్లిదండ్రులు కళాశాలకు దగ్గర్లో ఉన్న తమ బంధువులకు ఫోన్ చేసి పాపను తీసుకెళ్లాల్సిందిగా కోరారు. అయితే వెంటనే కాలీజే హాస్టల్ కు వెళ్లిన ఓ వ్యక్తికి.. విద్యార్థిని కాలేజీలో జరుగుతున్న పలు విషయాల గురించి తెలిపింది. రోజంతా ఒక్క క్లాసు కూడా చెప్పకుండా.. అర్ధరాత్రులు తరగతులు పెడుతూ వేధిస్తున్నాడని వివరించింది. ప్రన్సిపాల్ యే ఛైర్మన్ గా ఉండడంతో తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలని తెలియట్లేదని వాపోయింది. ఈ విద్యార్థినితోపాటు మరికొంత మంది కూడా ఇలాగే చెప్పడంతో.. వచ్చిన వ్యక్తి సదరు విద్యార్థిని టీసీ ఇవ్వాలని కోరారు. ఇందుకు ప్రిన్సిపాల్ రవింద్రారెడ్డి ఒప్పుకోకపోవడంతో గొడవ జరిగింది. బయటకు వచ్చిన వ్యక్తి ప్రిన్సిపాల్ అరాచకాల గురించి విద్యార్థి సంఘాల నాయకులకు చెప్పడంతో ధర్నా ప్రారంభించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రవిచంద్ర, రాజేశ్ లు బాధితులకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. రవింద్రరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడే కీచక పర్వానికి తెరతీశాడు. బాలికను లైంగికంగా వేధించాడు. ఫోన్లు, మెసేజ్ లు చేస్తూ వికృతంగా ప్రవర్తించాడు. చివరికి జైలు పాలయ్యాడు. హైదరాబాద్ లో మైనర్ బాలికను వేధించిన పాఠశాల ఉపాధ్యాయుడికి పోక్సో కోర్టు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. 25 ఏళ్ల యాచారం రమేష్ అనే ఉపాధ్యాయుడు 17 ఏళ్ల బాలికను వేధిస్తున్నాడు. తనను పెళ్లి చేసుకోకుంటే చచ్చిపోతానని బాలిక ఇంటికి కూడా వెళ్లి బెదిరించాడు. దీంతో బాలిక కుటుంబ సభ్యులు రమేష్ ను హెచ్చరించి వదిలేశారు. మరోసారి అలా చేస్తే పోలీసు కేసు పెడతామని బెదిరించారు. బాలిక నుండి వచ్చిన బెదిరింపుల తర్వాత యాచారం రమేష్ మరింత రెచ్చిపోయాడు. మెసేజ్ లు, కాల్స్ చేస్తూ వేధిస్తూనే వచ్చాడు. గతంలోని కాల్ రికార్డింగ్ లను ఆమె కుటుంబసభ్యులకు పంపించాడు.

## కోడెల పార్టీ మార్పు తప్పదా...

గుంటూరు, జూన్ 7, కోడెల శివప్రసాదరావు బతికున్నంత వరకూ పార్టీలో ఉన్నత స్థాయిలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ కోడెలను కాదని పదవులు పక్కకు పోయేవి కావు. ఇక గుంటూరు జిల్లాలో అయితే కోడెల చెప్పిందే వేదం. ఆయన ఊ అంటేనే చంద్రబాబు ఓకే అంటారు. లేదంటే ఎంతటి నేతనైనా పార్టీలో చేర్చుకునేది ఉండదు. పదవులు ఇచ్చేది అస్సలు ఉండదు. కోడెల శివప్రసాదరావును సాక్షాత్తూ చంద్రబాబు పల్నాడు పులిగా పిలిచే వారు. అలాంటి కోడెల శివప్రసాదరావు ఊహించని రీతిలో మరణించారు. పల్నాడులో పార్టీకి గట్టి దెబ్బ తగిలిందనే చెప్పాలి. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు ఏదైనా కావచ్చు. కానీ ప్రభుత్వ వేధింపులేనంటూ అప్పట్లో చంద్రబాబుతో పాటు టీడీపీ నేతలు పదే పదే విమర్శలు సంధించేవారు. అయితే తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ఉన్న కోడెల శివప్రసాదరావు కుటుంబాన్ని మాత్రం ఆయన మరణం తర్వాత పార్టీ దూరం పెడుతూ వస్తుంది. చివరకు సత్తెనపల్లి టిక్కెట్‌ను కూడా ఇవ్వనని చెప్పకనే చెప్పింది. కోడెల వారసుడిగా ఆయన కుమారుడు శివరామ్ గత కొద్ది రోజులుగా సత్తెనపల్లి నియోజకవర్గంలో పనిచేసుకుంటూ వెళుతున్నారు. 2014 ఎన్నికల్లో కోడెల శివప్రసాదరావు అక్కడి నుంచే గెలవడం, అది ఆయన సొంత గ్రామమున్న నియోజకవర్గం కావడంతో నరసరావుపేట నుంచి సత్తెనపల్లికి షిఫ్ట్ చేశారు. ఒకరకంగా అయిష్టంగానే కోడెల సత్తెనపల్లికి వచ్చారంటారు. డాక్టర్‌గా కూడా నరసరావుపేటలో మంచిపేరున్న కోడెలను కొన్ని సమికరణాల నేపథ్యంలో 2014లో సత్తెనపల్లికి పంపారు. 2014లో గెలిచిన కోడెల శివప్రసాదరావు 2019 ఎన్నికల్లో మాత్రం ఓటమి పాలయ్యారు. అయితే వారసుల వల్ల కోడెలకు చెడ్డపేరు వచ్చిందంటారు. ప్రత్యేకంగా తమకంటూ ఒక వర్గాన్ని తయారు చేసుకుని వారికే లబ్ది చేకూర్చడం, చిన్న చిన్న పనులలో కమిషన్లకు కక్కుర్తి పడ్డారన్న ఆరోపణలు అప్పట్లో వెల్లువెత్తాయి. దీంతో కోడెల మరణం తర్వాత సత్తెనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పదవిని చంద్రబాబు ఎవరికీ ఇవ్వలేదు. సత్తెనపల్లిలో పోటీ చేయడానికి కోడెల శివరాంతో పాటు రాయపాటి సాంబశివరావు కుమారుడు రంగారావు సయితం పోటీ పడ్డారు. వీరు కాకుండా మూడో గ్రూపు కూడా అక్కడ తయారు కావడంతో చంద్రబాబుకు మరింత తలనొప్పిగా తయారైంది. నాలుగేళ్లు సత్తెనపల్లి ఇన్‌ఛార్జి విషయంలో నాన్చిన చంద్రబాబు చివరకు కన్నా లక్ష్మీనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు దీంతో కోడెల కుటుంబం టీడీపీ అధినాయకత్వంపై మండిపడుతుంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న తమ కుటుంబాన్ని కాదని నిన్న గాక మొన్న పార్టీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణకు ఎలా ఇస్తారని శివరాం ప్రశ్నిస్తున్నారు. తమ కుటుంబానికి పార్టీ అన్యాయం చేసిందని ఆయన బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. తాను స్వతంత్ర అభ్యర్థిగానైనా బరిలోకి దిగుతానని హెచ్చరికలు కూడా పంపుతున్నారు. అయితే టీడీపీ అధినాయకత్వం మాత్రం కోడెల శివరాంను నచ్చచెప్పేందుకు ప్రయత్నాలు చేస్తుంది. కన్నాకు సహకరించాలని కోరుతుంది. అయితే తమ కుటుంబాన్ని దెబ్బతీసిన పార్టీని తాము కూడా గట్టి దెబ్బ కొట్టాలని కోడెల శివరాం భావిస్తున్నట్లు సమాచారం. ఆయన తన వర్గీయులతో సమావేశమై సమాలోచనలు జరుపుతున్నారు. అవసరమైతే వైసీపీలో చేరేందుకు కూడా తాము సిద్ధమన్న సంకేతాలను కోడెల శివరాం త్వరలో పంపనున్నట్లు తెలిసింది. దీంతో కోడెల కుటుంబం, ఆయన వ్యక్తిగత ఓటు బ్యాంకు ఎటు వైపు వెళుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

## సీఎం ఇలాకాలో యువగళం

కడప, జూన్ 7, (న్యూస్ పల్స్) కడప గడపలో నారా లోకేష్ యువగళం ఉత్సాహంగా సాగుతోంది. టీడీపీ విక్ అనుకున్న చోట పాదయాత్ర పీక్‌లో జరుగుతుండటం టీడీపీ వర్గాల్లో సంతోషాన్ని నింపుతోంది. మరోవైపు ముఖ్యమంత్రి ఇలాకాలో ప్రతిపక్ష నేత ర్యాలీకి లభిస్తున్న స్పందన రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.వైసీపీలో కడప కలవరం మొదలైంది. టీడీపీ విక్ అనుకున్న చోట లోకేష్ పాదయాత్ర పీక్‌లో జరగడమే దీనికి కారణం. ఏపీ రాజకీయాల్లో చోటు చేసుకున్న మార్పు దేనికి సంకేతమనే చర్చ సర్వత్రా జరుగుతోంది.ఏపిలో వైసీపీ ఉలిక్కి పడే పరిణామాలు కడపలో చోటు చేసుకుంటున్నాయి. నారా లోకేష్‌కు ఊహించని విధంగా లభిస్తున్న ఆదరణతో ఫ్యానుకు ఉక్కపోసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కడప గడపలో కంచుకోటలు బద్దలు అయ్యే అవకాశాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని టీడీపీ నేతల ధీమా వ్యక్తం చేస్తున్నారు.నారా లోకేష్ 117 రోజుల క్రితం మొదలు పెట్టిన యువగళం పాదయాత్రను లైట్ గా తీసుకున్న వైసీపీకి కడపలో లభిస్తున్న ఆదరణతో అలజడి మొదలైంది. ఇప్పటి వరకు జరిగిన యాత్ర ఒక ఎత్తు అయితే, యువగళం కడప గడపలో అడుగుపెట్టిన తరువాత కనిపిస్తున్న వైబ్రేషన్ మరో ఎత్తు అని చెప్పవచ్చంటున్నారు.నాలుగు నెలల క్రితం లోకేష్ పాదయాత్ర మొదలుపెట్టినప్పుడు హేళన చేసిన వైసీపీ ఇప్పుడు పునరాలోచించాల్సిన పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. లోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం కలిగించిన అడ్డంకులు, సమస్యలను దాటుకుని యాత్ర సాగుతోంది. చిత్తూరులో మొదలైన యువగళం అనంతపురం జిల్లాకు వచ్చే సరికి మార్క్ కనిపించింది.ఒక్క ఎమ్మెల్యే లేని కర్నూలులో కూడా యాత్ర ఫుల్ జోష్ తో సాగింది. ఇదంతా ఒక ఎత్తు అయితే గత నెల 23వ తేదీన కడప జిల్లాలో యువగళం పాదయాత్ర మొదలైన నాటి నుంచి వస్తున్న స్పందన...యాత్ర సాగుతున్న తీరును ఖచ్చితంగా గమనించాల్సిన అవసరం ఏర్పడింది.కడప జిల్లా అంటే వైసీపీకి కంచుకోట. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఈ జిల్లా నుంచి ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా టీడీపీ గెలుచుకోలేదు. మొదటి నుంచి వైఎస్ కుటుంబ ఆధిపత్యం ఉండే జిల్లాగా కడపను అంతా చూస్తారు. అయితే అలాంటి చోట రెండు వారాలుగా జరుగుతున్న నారా లోకేష్ యవగళం పాదయాత్రం నిజంగానే వైసీపీకి ఆందోళన కలిగిస్తుంది. ఆలోచింప చేస్తోంది.గత నెల 23వతేదీన కడప జిల్లాలో మొదలై జమ్మలమడుగు,పొద్దుటూరు, మైదుకూరు, కమలాపురం ల మిదుగా సాగుతున్న యాత్ర ప్రతి పక్ష టీడీపీలోనే కాదు...అధికార పక్ష వైసీపీలోను ఇప్పుడు చర్చగా మారింది. ఉదయంనుంచి సాయంత్రం వరకు సాగుతున్న పాదయాత్రకు చూసుకున్నా, ఇటు పబ్లిక్ మిటింగ్ లకు చూసుకున్నా జనం పోటెత్తుతున్నారు.విళ్లంతా కార్యకర్తలు మాత్రమే అనుకోవాడానికి లేదని యాత్ర జరుగుతున్న తీరును చూస్తే అర్థం అవుతుంది. పాదయాత్రకు మద్దతు తెలుపుతున్న వారిలో, యువగళంపై ఆసక్తి చూపుతున్నవారిలో యవత, మహిళలతో పాటు వివిధ వర్గాల ప్రజలు వస్తున్నారు. కేవలం తెలుగు దేశం కార్యకర్తలతోనే సాగుతున్న యాత్ర అని వైసీపీ లెక్కలు వేసుకుని సర్ధిచెప్పుకుంటే మాత్రం వారిని వారు మోసం చేసుకుంటున్నట్లేనని టీడీపీ నేతలు చెబుతున్నారు.లోకేష్‌పై మాటల దాడితో పాటు అధికారాన్ని అడ్డుపెట్టుకుని సృష్టించిన సమస్యలు మొదట్లో యాత్రకు కొంత అటెన్షన్ తెచ్చాయి. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అంటూ లోకేష్ చెప్పినట్లే, అధికార పార్టీ చర్యలు, అడ్డంకులు లోకేష్ యాత్రకు పరోక్షంగా ఫోకస్ తెచ్చి పెట్టాయి. తెలుగు దేశం పార్టీ బలంగా ఉండే అనంతపురంలో యాత్రకు జనం వచ్చారు అంటే అర్థం ఉన్నా, టీడీపీ విక్ అని అంతా భావించే కడప జిల్లాలోనే యువగళం పీక్ లో సాగడం మాత్రం ఆ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.కడపలో వివేకా హత్య విషయాన్ని సూటిగా ప్రస్తావించి...జగన్‌ను ప్రశ్నించి, సిఎంకు అసౌకర్య వాతావరణం కలిగించడంలో లోకేష్ సక్సెస్ అయ్యాడు. కడపకు సిఎంగా జగన్ ఏం చేశాడు అని ప్రశ్నించడం ద్వారా జిల్లా వాసుల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్నాడు. ఉద్యోగాలు, ఇరిగేషన్ వంటి స్థానిక సమస్యల ప్రస్తావన ద్వారా సభకు వచ్చిన వారిని ఆకట్టుకుంటున్నాడు.కర్నూలు జిల్లాలో వైఎస్ స్మృతి వనం వద్ద నమస్కరించడం ద్వారా పరిణితి ప్రదర్శించిన లోకేష్, తండ్రి వర్ధంతికి, జయంతికి జగన్ కడప జిల్లాకు రావడం తప్ప జిల్లాకు ఏం చేశాడు అని ప్రశ్నించడం ద్వారా మరింత సూటిగా దాడి చేశాడు.మొత్తంగా చూసుకుంటే రెండు వారాలుగా కడప జిల్లాలో సాగుతున్న లోకేష్ యువగళం మాత్రం కొత్త చర్చకు, వైసీపీలో కలవరానికి కారణం అవుతోంది

## శ్రీవారి ఆలయం ముందు హీరోయిన్‌కు ముద్దు పెట్టిన ఆదిపురుష్ డైరెక్టర్

ప్రభాస్ సినిమా కోసం ఫ్యాన్స్ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం డార్లింగ్ చేతిలో నాలుగైదు సినిమాలు ఉండగా ఇందులో ఆదిపురుష్ మొదట రిలీజ్ కానుంది.జూన్ 16న ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌తో బిజీ అయిన చిత్రయూనిట్ మంగళవారం(జూన్ 6) గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఇందుకోసం భారీగా ఖర్చు పెట్టింది.ఇకపోతే ఇప్పటికే ప్రభాస్ మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నాడు. తాజాగా ఆదిపురుష్ డైరెక్టర్ ఓం రౌత్, హీరోయిన్ కృతి సనన్ మరికొందరు టీమ్ సభ్యులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అధికారులు వీరికి పట్టువస్త్రాలు సమర్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత కృతి అక్కడి నుంచి వెళ్లిపోతుండగా ఓం రౌత్ ఆమెకు ముద్దు పెట్టి వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. తిరుమల కొండపై ఇలా చేయడం ఏంటని దర్శకుడి తీరుపై కొందరు నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్కటే.... కోటీశ్వరుడ్ని చేసింది

కర్నూలు, జూన్ 7,తొలకరి పడిందంటే అన్నదాతలు వ్యవసాయ పనులు మొదలుపెడతారు. సాగుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చకాచకా చేస్తూ ఉంటారు. ఇది సహజంగా తరచూ మనం చూస్తూనే ఉంటాం. కానీ ఆ ప్రాంతంలో తొలకరి జల్లు పడితే ఇక ఇంట్లో ఎవరూ ఉండరు. అంటే వర్షానికి ఇళ్లు కూలిపోతాయని కాదు..అంతా పొలాల్లోకి పరుగులు తీస్తారు. అరె వ్యవసాయం పండించాలనే పట్టుదల అనుకునేరు కాదు వజ్రాల వేట కోసం. ఇంతకీ పొలాల్లో వజ్రాల వేట అంటే ఇప్పటికే ఓ ఐడియా వచ్చేసి ఉంటుంది కదూ. దేశవ్యాప్తంగా తొలకరి జల్లుకురిస్తే అన్నదాతలు పంట పండిచే పనిలో బిజీబిజీగా ఉంటే కర్నూలు జిల్లాలో మాత్రం తొలకరి తర్వాత చిన్నాపెద్దా తేడా లేకుండా జనం పొలాల బాట పడతారు. వజ్రాల వేట కోసం ఇంటిల్లపాది పొలాలను జల్లెడ పడతారు. కర్నూలు జిల్లాలో ఇది ప్రతీ ఏడాది జరిగే తంతే.ముఖ్యంగా వజ్రకరూర్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వజ్రాలు తరచూ దొరకుతుండటంతో ఈ ప్రాంతంలోని పొలాలను ప్రజలు జల్లెడపడతారు.

## రైలు ప్రమాదంలో మరణించిన బీహారీల సంఖ్య 43.. మరో 18 మంది మిస్సింగ్



పట్నా: ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో జూన్ 2న జరిగిన ఘోర రైలు ప్రమాదంలో బీహార్ రాష్ట్రానికి చెందిన 43 మంది ప్రాణాలు కోల్పోయారు. బీహార్ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించింది. అదేవిధంగా మరో 18 మంది ఆచూకీ కూడా ఇప్పటివరకు లభ్యం కాలేదని బీహార్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపార్టుమెంట్ తెలిపింది.ఇక ప్రమాదంలో 47 మంది బీహారీలు తీవ్రంగా గాయపడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం తెలియజేసింది. కాగా మూడు రైళ్లు ఢీకొన్న ఈ బాలాసోర్ ఘటనలో మొత్తం 288 మంది ప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా తీవ్రంగా గాయపడి దేశవ్యాప్తంగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

## న్యూయార్క్‌ను కమ్మేసిన పొగ.. తీవ్ర స్థాయిలో కాలుష్యం



న్యూయార్క్: అమెరికాలోని న్యూయార్క్ నగరాన్ని పొగ కమ్మేసుకుంది. మంగళవారం రాత్రి ఆ నగరంలో తీవ్ర కాలుష్యం నమోదు అయ్యింది. కెనడాలో చెలరేగుతున్న దావానలం వల్ల .. న్యూయార్క్ నగరంలో ఆకాశాన్ని పొగ కమ్మేసింది. నగరంలో కాలుష్యం అనారోగ్య స్థాయికి చేరుకున్నది. ఢిల్లీ, బగ్దాద్ నగరాల కన్నా న్యూయార్క్‌లో ఎక్కువ రేంజ్‌లో కాలుష్యం ఉన్నట్లు తేలింది. న్యూయార్క్‌తో పాటు ఇతర అమెరికా నగరాలు స్మోక్‌తో ఇబ్బందిపడ్డాయి. డెట్రాయిట్ నగరంలో కాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు.న్యూయార్క్‌లో కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉన్న నేపథ్యంలో నగర ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఔట్‌డోర్ కార్యక్రమాలను రద్దు చేసుకోవాలని సూచించారు. మంగళవారం రాత్రి 1.05 నిమిషాల సమయంలో న్యూయార్క్‌లో కాలుష్య ఇండెక్స్ 0-500 మధ్య ఉన్నట్లు తేల్చారు. గాలి నాణ్యత మరీ మరీ అనారోగ్యకరంగా ఉన్నట్లు పేర్కొన్నారు.కెనడాలో కార్చిచ్చు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోంది. చాలా వేగంగా అడువులు అంటుకుంటున్నాయి. ఇప్పటి వరకు 3.3 మిలియన్ల హెక్టార్లలో అడవి కాలిపోయినట్లు అధికారులు తెలిపారు. దాదాపు 413 చోట్ల కార్చిచ్చు ఘటనలు నమోదు అయ్యాయి. 26 వేల మంది కెనడియన్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## వాట్సప్ స్టేటస్‌గా ఔరంగజేబు: కొల్హాపూర్‌లో ఉద్రిక్తత.. .



మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో బుధవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌ను కీర్తిస్తూ కందరు వాట్సప్ స్టేటస్ పెట్టుకోవడంతో కొల్హాపూర్‌లోని కొన్ని ప్రాంతాలలో ఉద్రిక్తత ఏర్పడింది. ఆందోళన చేపట్టిన నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచర్జి చేశారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సమీక్షిస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా ఉండాలని ఫడ్నవీస్ పిలుపునిచ్చారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. దీని వెనుక కుట్ర ఉండవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేవడతామని ఆయన హామీ ఇచ్చారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకున్నట్లు కేబినెట్ మంత్రులు సంభూరాజ్ దేశాయ్, దీపక్ కేసర్కర్ తెలిపారు.

### గొంతులో దిగిన కత్తితో బైక్‌పై ఆసుపత్రికి.. .

మహారాష్ట్రలోని నవీ ముంబైలో మంగళవారం సొంత తమ్ముడే కత్తితో పొడవడంతో అతని అన్న, 32 ఏళ్ల వ్యాపారి గొంతులో దిగిన కత్తితో మోటారు సైకిల్ నడుపుకుంటూ ఆసుపత్రి చేరుకోగా డాక్టర్లు అతడిని కాపాడారు. గొంతులో దిగిన కత్తి సిరలు, ధమనులను చీల్చకపోవడంతో తేజస్ పాటిల్ బతికిపోయాడని, లేకపోతే అతని ప్రాణాలు దక్కేవి కావని వైద్యులు తెలిపారు.జూన్ 3వ తేదీన సాన్‌పాడాలోని సెక్టార్ 5లోగల తన ఇంట్లో తేజస్ నిద్రిస్తుండగా అతని తమ్ముడు 30 ఏళ్ల మోనీష్ కత్తితో దాడి చేశాడు. అన్న గొంతుపై కత్తితో పొడిచి మోనీష్ పారిపోయాడు. రక్తం ధారగా కారుతుండగా నొప్పితోనే తేజస్ తన మోటారు సైకిల్ నడుపుతూ కిలో మీటరు దూరంలో ఉన్న ఆసుపత్రికి చేరుకున్నాడు.

## రష్యాలో 232 మంది ప్రయాణికుల అవస్థలు.. ముంబై నుంచి బయలుదేరనున్న ఎయిర్ ఇండియా విమానం




న్యూఢిల్లీ: ఢిల్లీ నుంచి శాన్‌ఫ్రాన్సిస్కో బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానాన్ని(ఒతితీ ఎనిటతిజీ ఈశ్రీతిణప్తబి) రష్యాకు దారి మళ్లించిన విషయం తెలిసిందే. విమానం ఇంజిన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో దాన్ని రష్యాని మగదాన్ విమానాశ్రయంలో మంగళవారం అత్యవసరంగా దించారు. అయితే ఆ విమానంలో ఉన్న 232 మంది ప్రయాణికులను శాన్‌ఫ్రాన్సిస్కోకు తరలించేందుకు ఎయిర్ ఇండియా ఇవాళ ప్రత్యేక విమానాన్ని పంపుతోంది. మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి ఆ విమానం రష్యాకు వెళ్లనున్నది.మంగళవారం ఢిల్లీ నుంచి అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోకు ఎయిర్ ఇండియాకు చెందిన ఒఎ173 విమానం బయలుదేరింది. కొద్దిసేపటి తర్వాత ఓ ఇంజిన్‌లో సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలెట్ రష్యాలోని సమీపంలోని మగదాన్ విమానాశ్రయాన్ని సంప్రదించి అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి కోరారు.విమానంలోని ప్రయాణికులు మగదాన్ లో రాత్రంతా గడిపారు. అయితే అక్కడ జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నట్లు పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియా తెలిపారు. ఎయిర్‌లైన్స్ సంస్థతో టచ్‌లో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. విమానంలో ఆరుగంటల పాటు కూర్చున్న ప్రయాణికులు ఆ తర్వాత ఓ హోటల్ గదిలోకి వెళ్లారు.

## రైల్వే గేట్‌ను ఢీకొన్న ట్రాక్టర్.. న్యూఢిల్లీ-భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెను ప్రమాదం




ఒడిశా లోని బాలాసోర్ జిల్లాలో గత శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదం ఎంతటి విషాదాన్ని మిగిల్చిందో తెలిసిందే. రెప్పపాటులో జరిగిన ఈ దుర్ఘటన ఎంతోమంది కుటుంబాలను చీకట్లోకి నెట్టింది. 288 మంది ప్రాణాలను బలితీసుకుంది. ఈ దుర్ఘటన మరవకముందే జార్ఖండ్ లోని బొకారో జిల్లాలో మరో రైలుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది.మంగళవారం సాయంత్రం సంతాల్దిహ్ రైల్వే క్రాసింగ్ సమీపంలోని రైల్వే గేటును ట్రాక్టర్ ఢీకొంది. అనంతరం గేటుకు, ట్రాక్‌కు మధ్యలో ఇరుక్కు పోయింది. అదే సమయంలో న్యూఢిల్లీ-భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ వచ్చింది. ట్రాక్ మధ్యలో ఇరుక్కున్న ట్రాక్టర్‌ను గమనించిన లోకో పైలెట్ వెంటనే అప్రమత్తమై రైలును ఆపివేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనపై సౌత్ ఈస్టర్న్ రైల్వే డీఆర్ఎమ్ మనీష్ కుమార్ మాట్లాడుతూ.. 'న్యూఢిల్లీ-భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ వస్తున్న సమయంలో బొకారో జిల్లాలోని భోజుదిహ్ స్టేషన్ సంతాల్దిహ్ రైల్వే క్రాసింగ్ వద్ద రైల్వే గేటును వేశారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ట్రాక్టర్ రైలు గేటును బలంగా ఢీ కొట్టింది. అనంతరం రైలు గేటు, పట్టాల మధ్య ఇరుక్కుపోయింది. ఇది గమనించిన లోకో పైలెట్ అప్రమత్తమై బ్రేకులు వేయడంతో రైలు ఆగింది. దీంతో పెను ప్రమాదం తప్పింది' అని తెలిపారు. ఘటన తర్వాత ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుంచి పరారైనట్లు చెప్పారు. ఈ మేరకు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను సీజ్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## నవీ ముంబైలో శ్రీవారి ఆలయానికి భూమి పూజా.. పాల్గొన్న సీఎం షిండే



ముంబై: నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆలయానికి అర్చకులు భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే, రేమాండ్స్ అధినేత సింఘానియా, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ధర్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ.. తిరుమల తరహాలో నవీ ముంబాయిలో శ్రీవారి ఆలయాని నిర్మించడానికి టీటీడీ ముందుకు రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆలయ నిర్మాణంతో నవీ ముంబాయి ఆర్థికంగా ముందుకు వెళ్తుందని భావిస్తున్నామన్నారు. ఆలయానికి సమీపంలోని తీర ప్రాంతం నుంచి నిర్మిస్తున్న అతి పెద్ద బ్రిడ్జితో కోల్హాపూర్ లక్ష్మి అమ్మవారి ఆలయానికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు.తిరుమల వెళ్ళి స్వామివారిని దర్శించుకోలేని భక్తులకు.. నవీ ముంబైలో నిర్మిస్తున్న ఆలయంలో స్వామివారిని దర్శించుకునే అదృష్టం లభిస్తుందన్నారు.శ్రీవారి ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం 10 ఏకరాల స్థలం కేటాయించిందని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయ తరహాలోనే నవీ ముంబైలో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండేళ్లలో ఆలయ నిర్మాణంపూర్తి చేసి భక్తులకు దర్శనం కల్పిస్తామని చెప్పారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో మాగుంట రాఘవకు బెయిల్

న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మాగుంట రాఘవకు ఊరట లభించింది. మాగుంట రాఘవకు ఢిల్లీ హైకోర్టు 15 రోజుల పాటు బెయిల్ మంజూరు చేసింది.తన అమ్మమ్మ అనారోగ్యంతో ఉందని బెయిల్ కోసం రాఘవ హైకోర్టును ఆశ్రయించగా.. నేడు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది.కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మాగుంట రాఘవను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



ఫిబ్రవరి 10న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. సౌత్ గ్రూప్ తరపున చెల్లించిన రూ.100 కోట్ల ముడుపుల వ్యవహారంలో రాఘవరెడ్డి పాత్ర ఉందని.. ఇప్పటికే ఈ కేసులో అరెస్ట్ అయిన నిందితులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఈడీ ఆరోపించింది.

## వర్జీనియాలో కాల్పుల కలకలం..

**ఇద్దరు మృతి, 12 మందికి గాయాలు**



వర్జీనియా: అగ్రరాజ్యం అమెరికాలో కాల్పులు కలకలం సృష్టించాయి. వర్జీనియాలోని రిచ్‌మండ్‌లో హైస్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక తర్వాత జరిగిన కాల్పుల్లో ఇద్దరు మృతిచెందగా, మరో 12 మంది గాయపడ్డారు. మంగళవారం సాయంత్రం హ్యూగెనాట్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ కార్యక్రమం జరిగింది. అనంతరం స్కూలు సమీపంలో ఉన్న మన్రో పార్కులో దుండగులు కాల్పులకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. మరణించినవారిలో 18, 36 ఏండ్ల వయస్కులు ఉన్నట్లు వర్జీనియా సిటీ పోలీస్ చీఫ్ రిక్ ఎడ్వర్డ్స్ వెల్లడించారు.హ్యూగెనాట్ హైస్కూల్ గ్రాడ్యుయేషన్ తర్వాత మన్రో పార్క్‌లో కాల్పులు జరిగినట్లు రిచ్‌మండ్ పబ్లిక్ స్కూల్స్ అధికారి మాథ్యూ స్టాన్లీ తెలిపారు. ఈ కాల్పుల ఘటనతో మరో పాఠశాల గ్రాడ్యుయేషన్ వేడుకను రద్దు చేశామని చెప్పారు. కాల్పులు జరిగిన మన్రో పార్క్ వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నామని నగర మేయర్ లెవర్ ఎం. స్టోనీ ట్విట్టర్ వేదిక ప్రకటించారు. ప్రజలెవరూ ఈ ప్రాంతానికి రావద్దని కోరారు.

## ఐరాస భద్రతా మండలిలో ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం.. బెలారస్‌కు దక్కని స్థానం



ఐక్యరాజ్యసమితి: ఐక్యరాజ్య సమితి లోని శక్తిమంతమైన విభాగం భద్రతా మండలిలో తాత్కాలిక సభ్య దేశాలుగా అల్జీరియా, గయానా, సియెర్రా లియోన్, స్లొవేనియా, దక్షిణ కొరియా ఎన్నికయ్యాయి. రెండేండ్ల కాలపరిమితికి గాను ఐరాస సాధారణ సభ తాత్కాలిక సభ్యదేశాలనుఎన్నుకున్నది. అయితే ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో పాలుపంచుకుంటున్న బెలారస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఆ దేశానికి సభ్యత్వం కల్పించేందుకు సభ్యదేశాలు తిరస్కరించాయి. కొత్తగా ఎన్నికైన దేశాలు 2014, జనవరి 1న బాధ్యతలు స్వీకరించనున్నాయి.తాత్కాలిక సభ్యదేశాల ఎంపిక కోసం జరిగిన ఓటింగ్‌లో గయానాకు 191 ఓట్లు రాగా, సియెర్రా లియోన్ 188, అల్జీరియా 184, దక్షిణ కొరియాకు 180 ఓట్లు పోలయ్యాయి. ఇక ఐదో సభ్యదేశంగా బెలారస్‌కు స్లొవేనియాకు మధ్య పోటీ నెలకొనగా.. స్లొవేనియాకు 153 ఓట్లు వచ్చాయి. బెలారస్‌కు 38 ఓట్లు మాత్రమే నమోదయ్యాయి. కాగా, అల్బేనియా, బ్రెజిల్, గబాన్, ఘనా, యూఏఈ దేశాల పదవీ కాలం ఈ ఏడాది చివరితో ముగిసునున్నది. ఈ నేపథ్యంలో కొత్తగా ఈ ఐదు దేశాలకు తాత్కాలిక సభ్యత్వం కల్పించారు. ఐరాస భద్రతా మండలిలో 15 దేశాలకు సభ్యత్వం ఉంటుంది. వాటిలో ఐదు శాశ్వత సభ్యదేశాలు కాగా.. పది అశాశ్వత సభ్యదేశాలు ఉంటాయి. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉన్నది. అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యదేశాలు. వీటికి వీటో హక్కు ఉంటుంది.

## ఆధార్‌తో యూపీఐ పేమెంట్: గూగుల్‌పేలో కొత్త ఫీచర్

గూగుల్‌పే యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆధార్‌తో యూపీఐ చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కు యూజర్లు గూగుల్‌పే యాప్‌లో నమోదు చేసుకోవచ్చు.ఆధార్ ఆధారిత యూపీఐ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా గూగుల్‌పే యూజర్లు డెబిట్ కార్డ్ లేకుండానే తమ యూపీఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కోట్లాది మంది యూపీఐ చెల్లింపులను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇది చాలా మంది వినియోగదారులకు యూపీఐ ఐడీలను సెటప్ చేసుకునేందుకు, డిజిటల్ చెల్లింపులు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.ఆధార్‌తో యూపీఐ పేమెంట్ అవకాశం ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని బ్యాంకుల కస్టమర్లకు మాత్రమే ఉండగా త్వరలో మరిన్ని బ్యాంకులు ఈ సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆధార్ ద్వారా యూపీఐ చెల్లింపులను వినియోగించుకోవాలంటే ఆధార్, బ్యాంక్‌లో నమోదు చేసుకున్న ఫోన్ నంబర్ ఒకటే అయి ఉండాలి. అలాగే బ్యాంక్ ఖాతా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి.గూగుల్‌పే యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డ్ లేదా ఆధార్ ఆధారిత యూపీఐ నమోదును ఎంపిక చేసుకోవచ్చు. ఆధార్‌ని ఎంచుకుంటే నమోదు ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని మొదటి




ఆరు అంకెలను నమోదు చేయాలి. ప్రామాణీకరణ దశను పూర్తి చేయడానికి ఆధార్ బ్యాంక్ నుంచి వచ్చిన ఓటీపీలను నమోదు చేయాలి. తర్వాత ప్రక్రియను బ్యాంక్ పూర్తి చేశాక యూపీఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు.కస్టమర్‌లు లావాదేవీలు చేయడానికి లేదా బ్యాలెన్స్‌ని చెక్ చేయడానికి గూగుల్ యాప్‌ని ఉపయోగించవచ్చు. ఆధార్ నంబర్‌లోని మొదటి ఆరు అంకెలను నమోదు చేసిన తర్వాత, అది ధ్రువీకరణ కోసం ఔఖఅఎ ద్వారా ఖఎఆంఎకి వెళ్తుంది. ఈ ప్రక్రియ వినియోగదారుల ఆధార్ నంబర్ భద్రతను నిర్ధారిస్తుంది. ఇక్కడ గుర్తించాల్సిన విషయం ఏంటంటే గూగుల్‌పే ఆధార్ నంబర్‌ను స్టోర్ చేయదు.

# అరుదైన మైలురాళ్లకు చేరువలో రోహిత్ శర్మ




మరికొద్ది గంటల్లో ప్రారంభంకాబోయే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్‌తో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్‌ల్లో హాఫ్ సెంచరీ కొట్టనున్నాడు.ఇప్పటివరకు 49 టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన రోహిత్‌కు ఈ డబ్ల్యూటీసీ ఫైనల్ 50వది. 49 టెస్ట్‌ల్లో 83 ఇన్నింగ్స్‌లు ఆడిన హిట్‌మ్యాన్.. 45.7 సగటున 9 సెంచరీలు, 14 హాఫ్ సెంచరీల సాయంతో 3379 పరుగులు చేశాడు. కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే ఈ మ్యాచ్‌లో రోహిత్ అద్భుతంగా ఆడి, జట్టును గెలిపించాలని ఆశిద్దాం.నేటి నుంచి ప్రారంభంకాబోయే డబ్ల్యూటీసీ ఫైనల్లో రోహిత్ మరో 27 పరుగులు చేస్తే, అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 13000 పరుగులు పూర్తి చేసిన మూడో భారత ఓపెనర్‌గా రికార్డుల్లోకెక్కుతాడు. ఈ జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్ 15758) టాప్‌లో ఉండగా.. సచిన్ (15335) రెండో స్థానంలో ఉన్నాడు.రోహిత్ శర్మ డబ్ల్యూటీసీ ఫైనల్లో 13000 పరుగుల మార్కును అందుకుంటే దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్‌కు (12258) సైతం సాధ్యం కాని ఫీట్‌ను అందుకున్న ఘనత సాధిస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 10000 పరుగులు పూర్తి చేసిన భారత ఓపెనర్లలో వీరి తర్వాత శిఖర్ ధవన్ (10867) ఉన్నాడు.వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక పరుగులు సాధించిన భారత ఆటగాళ్ల జాబితాలో రోహిత్.. విరాట్ కోహ్లి తర్వాతి స్థానంలో ఉన్నాడు. రెండు డబ్ల్యూటీసీ సైకిల్స్‌లో కోహ్లి 1803 పరుగులు చేసి అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ 36 ఇన్నింగ్స్‌ల్లో 52.76 సగటున 1794 పరుగులు చేసి రెండో ప్లేస్‌లో ఉన్నాడు. డబ్ల్యూటీసీలో హిట్‌మ్యాన్ 6 సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలు సాధించాడు.ఇదిలా ఉంటే, భారత్-ఆస్ట్రేలియా మధ్య ఓవల్ వేదికగా జూన్ 7 నుంచి 11 వరకు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ జరుగనున్న విషయం తెలిసిందే. భారతకాలమానం ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభంకానుంది.

# వరుసగా రెండో మ్యాచ్‌లో విండీస్ ప్రతాపం




వెస్టిండీస్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో పసికూన యూఏఈపై ప్రతాపం చూపించింది. 3 వన్డేల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన విండీస్..నిన్న (జూన్ 6) జరిగిన రెండో వన్డేలో 78 పరుగుల తేడాతో గెలుపొందింది. ఫలితంగా సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరీబియన్ టీమ్.. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (70 బంతుల్లో 64; 4 ఫోర్లు, 4 సిక్సర్లు), జాన్సన్ చార్లెస్ (47 బంతుల్లో 63; 8 ఫోర్లు, 3 సిక్సర్లు), చివర్లో ఓడియన్ స్మిత్ (24 బంతుల్లో 37; 3 ఫోర్లు, సిక్స్) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతో 49.5 ఓవర్లలో 306 పరుగులకు ఆలౌటైంది. యూఏఈ బౌలర్లలో జహూర్ ఖాన్ 3.. అఫ్జల్ ఖాన్, సంచిత్ శర్మ, అలీ నసీర్ తలో 2 వికెట్లు, ఆదిత్య షెట్టి ఓ వికెట్ పడగొట్టారు.307 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన యూఏఈ.. 95 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న దశలో బాసిల్ అహ్మద్ (49), అలీ నసీర్ (57), అయాన్ అఫ్జల్ ఖాన్ (25 నాటౌట్) ఆదుకునేందుకు విఫలయత్నం చేశారు. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. యూఏఈ.. ఓవర్లు మొత్తం ఆడి 7 వికెట్ల నష్టానికి 228 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. విండీస్ బౌలర్లలో హాడ్జ్, రోస్టన్ ఛేజ్ తలో 2 వికెట్లు.. అకీమ్ జోర్డన్, ఓడియన్ స్మిత్, యాన్నిక్ కారియా తలో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య జూన్ 9న నామమాత్రపు మూడో వన్డే జరుగనుంది.

# వార్నర్ చాలా డేంజర్.. త్వరగా ఔట్ చేయకపోతే చాలా కష్టం: కోహ్లి

లండన్ వేదికగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ముందు ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్‌పై భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లి ప్రశంసల వర్షం కురిపించాడు.వార్నర్ చాలా ప్రమాదకరమని విరాట్ కొనియాడాడు. "వార్నర్ ఆస్ట్రేలియాకు ఇంపాక్ట్ ప్లేయర్. అతడు మంచి టచ్‌లో ఉన్నప్పుడు మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తాడు.అతడిని త్వరగా ఔట్ చేయకపోతే ఆటను మన నుంచి లాగేసుకుంటాడు. అతడు బౌండరీలు కొట్టడం ప్రారంభించిండంటే అపడం చాలా కష్టం. కాబట్టి డేవిడ్ భాయ్‌కు ఎటువంటి అవకాశాలు ఇవ్వకూడదు. అతడు ఆస్ట్రేలియా తరపున టెస్టు క్రికెట్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. వార్నర్ చాలా ప్రమాదకరమైన ఆటగాడు. అతడిని తొందరగా పెవిలియన్‌కు పంపేందుకు మేము ఇప్పటికే వ్యూహాలు రచించాము" అని ఐసీసీ షేర్ చేసిన వీడియోలో కోహ్లి పేర్కొన్నాడు.భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్, పుజారా, విరాట్ కోహ్లి, రహానే, రవీంద్ర జడేజా, భరత్, అశ్విన్, షమి, సిరాజ్, ఉమేశ్ యాదవ్




# ఇంగ్లండ్ క్రికెటర్ మొయిన్ అలీ సంచలన నిర్ణయం



ఆల్‌రౌండర్ మొయిన్ అలీ సం?చలన నిర్ణయం తీసుకున్నాడు. 2021 సెప్టెంబర్‌లో టెస్ట్‌లకు గుడ్‌బై చెప్పిన ఇతను.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నాడు.ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) విజ్ఞప్తి మేరకు అలీ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. దీంతో ఈసీబీ మొయిన్‌ను జూన్ 16 నుంచి ప్రారంభంకానున్న యాషెస్ సిరీస్‌కు ఎంపిక చేసింది.తొలి రెండు టెస్ట్‌లకు ఎంపిక చేసిన జట్టులోని జాక్ లీచ్ గాయపడటంతో అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు మొయిన్‌ను రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కు తీసుకోవాలని ఈసీబీ కోరగా, అందుకు అతను అంగీకరించాడు. కాగా, మొయిన్ 2021లో టెస్ట్‌లకు రిటైర్మెంట్ ప్రకటించాక రెడ్ బాల్‌తో కనీసం ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కూడా ఆడలేదు. అయినా ఈసీబీ ఇతనిపై నమ్మకంతో రిటైర్మెంట్‌ను సైతం వెనక్కు తీసుకునేలా చేసి, జట్టులోకి ఆహ్వానించింది.మొయిన్ రాకతో ఇంగ్లండ్ బలం పుం?జుకున్నట్లు కనిపిస్తున్నప్పటికీ.. ఓ విషయం మాత్రం ఈసీబీని లోలోపల కలవరపెడుతుంది. అదేంటంటే.. మొయిన్‌కు ఆస్ట్రేలియాపై చెత్త రికార్డు ఉండటం. ఆసీస్‌పై 11 టెస్ట్‌లు ఆడిన మొయిన్.. బ్యాటింగ్‌లో కాస్త పర్వాలేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం పూర్తిగా తేలిపోయాడు. ఇతని యావరేజ్ ఆసీస్‌పై ఏకంగా 64.65గా ఉంది. ఇది అతని కెరీర్ యావరేజ్‌కు రెండింతలు. కెరీర్‌లో ఇప్పటివరకు 64 టెస్ట్‌లు ఆడిన మొయిన్.. 195 వికెట్లు పడగొట్టి, 2914 పరుగులు సాధించాడు.

యాషెస్ సిరీస్ తొలి రెండు టెస్ట్‌లకు ఇంగ్లండ్ జట్టు..

హ్యారీ బ్రూక్, బెన్ డకెట్, జో రూట్, జాక్ క్రాలే, డేనియల్ లారెన్స్, బెన్ స్టోక్స్, క్రిస్ వోక్స్, జానీ బెయిర్ స్టో, ఓలీ పోప్, జేమ్స్ ఆండర్సన్, స్టువర్ట్ బ్రాడ్, మాథ్యూ పాట్స్, జోష్ టంగ్, మార్క్ వుడ్, ఓలీ రాబిన్సన్, మొయిన్ అలీ

ఇంగ్లండ్-ఆస్ట్రేలియా మధ్య ఇంగ్లండ్ వేదికగా జరిగే యాషెస్ సిరీస్ షెడ్యూల్..

తొలి టెస్ట్, జూన్ 16-20, ఎడ్జ్‌బాస్టన్
రెండో టెస్ట్, జూన్ 28-జులై 2, లార్డ్స్
మూడో టెస్ట్, జులై 6-10, హెడింగ్లే
నాలుగో టెస్ట్, జులై 19-23, ఓల్డ్ ట్రాఫర్డ్
ఐదో టెస్ట్, జులై 27-31, ఓవల్

# డబ్ల్యూటీసీ ఫైనల్‌కు వర్షం ముప్పు.. చివరి రెండు రోజుల్లో!



భారత్-ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌కు సర్వం సిద్ధమైంది. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ బుధవారం(జూన్7) మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రారంభం కానుంది.దాదాపు పదేళ్లగా ఐసీసీ ట్రోఫీ నెగ్గని భారత జట్టు.. ఈసారి డబ్ల్యూటీసీ ఫైనల్ ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉంది. పటిష్ఠ ఆస్ట్రేలియాను ఇంగ్లండ్ గడ్డపై మట్టికరిపించేందుకు రోహిత్ సేన వ్యూహాలు రచిస్తోంది.మరోవైపు ఆస్ట్రేలియా కూడా ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించి.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పరాభవానికి ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోంది. ఇక మ్యాచ్ జరిగే ఓవల్‌లో పిచ్ ఎలా ప్రవర్తిస్తుందో, ఐదు రోజుల పాటు వాతవారణం ఎలా ఉంటుందో ఓ లుక్కేద్దం.సాధారణగా ఓవల్ పిచ్‌పై మంచి బౌన్స్ ఉంటుంది. అది పేసర్లకు అనుకూలం కాగా, మంచి షాట్‌లకు కూడా అవకాశం ఉంటుంది. స్వింగ్ ప్రభావం తక్కువ. నిలదొక్కుకుంటే బ్యాటర్లు చక్కగా పరుగులు రాబట్టవచ్చు. అయితే జూన్ నెలలో తొలిసారి ఈ మైదానంలో టెస్టు జరుగుతుండటంతో ఎవరికీ పిచ్‌పై పూర్తి స్పష్టత లేదు.జూన్ మొదటి వారంలో ఇంగ్లండ్‌లో వేసవి కాలం మొదలవుతుంది. కాబట్టి మ్యాచ్ జరిగే తొలి మూడు రోజులు వాతావారణం క్లియర్‌గా ఉంటుందని, ఆఖరి రెండు రోజుల్లో తెలికపాటి వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని అక్కడి వాతావారణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఒక వర్షం అంతరాయం కలిగించిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు రిజర్వ్‌డే ఉంది కాబట్టి పెద్దగా సమస్యలేదు. జూన్ 12ను ఐసీసీ రిజర్వ్ డేగా నిర్ణయించింది.

## "ద బాస్".. ఇక్కడి దాకా తీసుకొచ్చాడంటే, గెలిపిస్తాడంతే..!

భారత్, ఆస్ట్రేలియా మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ ప్రారంభానికి కొద్ది గంటల సమయం మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం ఇరు జట్లు ప్రాక్టీస్‌ను పక్కన పెట్టి వ్యూహరచనలో నిమగ్నమై ఉన్నాయి.ఏ బ్యాటర్‌కు ఎలా అడ్డుకట్ట వేయాలో.. ఏ బౌలర్‌ను ఎలా నిలువరించాలో అన్న వాటిపై ఇరు జట్లు పథకాలు రచిస్తున్నాయి. తుది జట్లపై అనధికారికంగా ఇరు జట్లు ఇప్పటికే ప్రకటన చేశాయి. ఇక




మిగిలింది మ్యాచ్ ఆరంభమే.కాగా, డబ్ల్యూటీసీ ఫైనల్ 2021-23లో భారత్, ఆస్ట్రేలియా జట్లు గెలుపుపై ధీమాగా ఉన్నప్పటికీ.. గత రికార్డుల ప్రకారం చూస్తే టీమిండియాకే విజయావకాశాలు అధికంగా ఉన్నాయని తెలుస్తోంది.




# ఆ బడా నిర్మాత ఏకంగా 14 సినిమాలతో బిజీ!



ఏ నిర్మాతైనా నాలుగు సినిమాలు నిర్మిస్తేనే అతనంత బిజీగా మరో నిర్మాత లేడనుకుంటాం. మరి ఒకేసారి 14 సినిమాలు నిర్మాణంలో బిజీగా ఉన్నా నిర్మాతని ఏమనాలి? అవిగాక దర్శకుడిగా...హోస్ట్ గానూ బాధ్యతలు నిర్వహిస్తున్న అతని పనితనాన్ని ఎలా కొలవాలి? అంటే మాటలు లేవనే అనాలి.అవును బాలీవుడ్ దర్శక-నిర్మాత కరణ్ జోహార్ ఇప్పుడు ఏకంగా ఒకేసారి 14 సినిమాలు నిర్మిస్తున్నారు. వాటిలో ఏడు సినిమాలు ఆన్ సెట్స్ లోఉండగా ..మరో ఏడు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాయి.వాటన్నింటిని మోనటరింగ్ చేసుకుంటూ కరణ్ బిజీగా ఉన్నారు. అంతేనా మరోవైపు 'కాపీ విత్ కరణ్' టాక్ షోని హోస్ట్ చేస్తున్నారు. ఈ మధ్యనే మళ్లీ దర్శకుడిగానూ కంబ్యాక్ అవుతున్నారు. 'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ' సినిమాతో మళ్లీ మెగా ఫోన్ పట్టిన సంగతి తెలిసిందే.దాదాపు ఏడేళ్ల గ్యాప్ తర్వాత దర్శకుడిగా పనిచేస్తున్న చిత్రమిది. భారీ అంచనాల మధ్య చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. జులైలో సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించి పనిచేస్తున్నారు. ఓసారి కరణ్ నిర్మాణంలో ఉన్న సినిమాల జాబితా చూస్తే..విక్కీ కౌశల్..దీప్తి ద్రిమి జంటగా 'మేరే మెహబూబ్ మేరే సనమ్' ..సిద్దార్థ్ మల్హోత్రా..రాశీఖన్నా..దిశా పటానీ జంటగా 'యోధ'..అక్షయ్ కుమార్ హీరోగా ప్రఖ్యాత న్యాయవాది సి. శంకరన్ నాయర్ జీవిత కథ ఆధారంగా ఓసినిమా.. సారా అలీ ఖాన్ తో 'యే వతన్ మేరే వతన్' ..కాజోల్-పృథ్వీరాజ్..ఇబ్రహీం అలీఖాన్ కలయికలో 'సార్జామీన్'.. జాన్వీకపూర్..రాజ్ కుమార్ రావ్ లు జోడీగా 'మిస్టర్ ఔర్ మిసెస్ మహి' చిత్రాలకు దర్శకుడిగా..నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఈ సినిమాలన్నీ ఏడాదిలో విడుదలయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. మరో ఏడు చిత్రాలకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వాటిలో ఎన్నింటికి కరణ్ దర్శకత్వం వహిస్తారు? అన్నది తెలియాలి. కొన్నింటిని ఆయనే స్వయంగా టేకప్ చేసే అవకాశం ఉంది.

# సలార్.. తెలుగు బిజినెస్ అన్ని వందల కోట్లా!



యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో సత్తా చాటుతోన్నాడు. ఇలా ఇప్పటికే కొన్ని సినిమాలతో పాన్ ఇండియా రేంజ్లో ప్రేక్షకులను అలరించగా.. ఇప్పుడు 'ఆదిపురుష్' మూవీతో రాబోతున్నాడు. అంతేకాదు ఇప్పుడు ఏకకాలంలోనే ప్రభాస్ నాలుగైదు ప్రాజెక్టులు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతోన్నాడు. అందులో ఫుల్ లెంగ్త్ యాక్షన్ ఎంటర్టైనర్గా వస్తున్న 'సలార్' ఒకటి.కేజీఎఫ్ సిరీస్తో తన సత్తాను ప్రపంచానికి చాటుకున్న ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తోన్న 'సలార్' మూవీకి సంబంధించిన షూటింగ్ దాదాపుగా పూర్తైంది. దీంతో పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా శరవేగంగా జరుపుతున్నారు. అదే సమయంలో నిర్మాతలు ఈ చిత్రానికి సంబంధించిన థియేట్రికల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ను కూడా అప్పుడే మొదలు పెట్టేశారని ప్రచారం జరుగుతోంది.'సలార్' మూవీపై ఉన్న నమ్మకంతో చిత్ర నిర్మాతలు దీన్ని సొంతంగా అన్ని ఏరియాల్లోనూ విడుదల చేయాలని అనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ విడుదలకు ముందే వ్యాపారం చేసుకుంటే లాభాలను ఆర్జించవచ్చని వాళ్లు ప్లాన్ చేసుకున్నారట. దీంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల హక్కులకు కొన్ని మొత్తాలను ఫిక్స్ చేసినట్లు తాజాగా తెలిసింది.ముఖ్యంగా 'సలార్' మూవీకి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల థియేట్రికల్ హక్కుల కోసం నిర్మాతలు భారీ మొత్తాలనే ఫైనల్ చేశారట. విశ్వసనీయ ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమాకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రైట్స్కు రూ. 100 కోట్లు నైజాం హక్కులు రూ. 75 కోట్లు రేటును ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రూ. 40 కోట్ల రేటు ఉన్న సీడెడ్లో మాత్రం బళ్లారి సాయి సొంతంగా రిలీజ్ చేస్తున్నారట.ఇలా తెలుగు రాష్ట్రాలకే నిర్మాతలు రూ. 215 కోట్లు మేర బిజినెస్ చేయబోతున్నట్లు తెలిసింది. వీటి కోసం ఇప్పటికే కొన్ని నిర్మాణ సంస్థలు చర్చలు కూడా జరిపినట్లు టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉండగా.. ప్రభాస్ హీరోగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేయబోతున్నారు. ఇందులో శృతి హాసన్ హీరోయిన్గా నటిస్తోంది. దీన్ని హ్పంబళే ఫిల్స్ సంస్థ భారీగా నిర్మిస్తోంది.

# రెండో పెళ్లి.. కొడుకుతో ఇబ్బంది: ఆశిష్ విద్యార్థి



విలక్షణ నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న వ్యక్తి ఆశీష్ విద్యార్థి. గత నెలలో అతను రెండో పెళ్లి చేసుకొని అందరికి ఊహించని సర్ప్రైజ్ ఇచ్చారు. ఇక పెళ్లి అయ్యేంత వరకు అతను వేరొక మహిళాతో రిలేషన్ లో ఉన్నారనే విషయం కూడా ఎవరికి తెలియదు. అయితే పెళ్లి తర్వాత మాత్రం 60 ఏళ్ళ వయస్సులో అవసరమా అంటూ చాలా మంది సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు.ఇదిలా ఉంటే వైవాహిజ జీవితంలో మనస్పర్థలు వస్తూ ఉంటాయి. అయితే భార్యాభర్తలు విడిపోవాలని అనుకున్నప్పుడు పిల్లలు మాత్రం చాలా ఇబ్బంది పడతారు. ఇదే విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో ఆశీష్ విద్యార్థి పంచుకున్నారు. తన మొదటి భార్యతో రాజోషితో తనకి ఆర్ట్ అనే ఒక కొడుకు ఉన్నాడని చెప్పారు. అయితే అతను యుక్త వయస్సులో ఉన్నవాడు. మేము విడిపోతున్నామని చెప్పడానికి చాలా ఇబ్బంది పడ్డా.నిజానికి రాజోషితో తనకి చాలా కాలంగా మనస్పర్థల కారణంగా గొడవలు అవుతున్నాయి. మా ఇద్దరి గొడవలు సంగతి కొడుక్కి కూడా తెలుసు. అయిన కూడా విడిపోవాలని డిసైడ్ అయినపుడు దానిని అతను ఎలా యాక్సప్ట్ చేస్తాడో అని భయం వేసింది. అలాగే చెప్పడానికి చాలా మొహమాట పడ్డాను. అయితే రాజోషితో ఇంకా కలిసి ఉంటే మా మధ్య గొడవలు మరింత పెరిగే అవకాశం ఉందనిపించింది.ఫైనల్ గా నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చింది. దీంతో అతనినితో మాట్లాడి అర్థమయ్యే విధంగా చెప్పడం జరిగింది. ఇక ఆర్ట్ కూడా మా నిర్ణయాలని గౌరవించాడు. అలాగే విడిపోవాలనే మా అభిప్రాయాల్ని గౌరవించాడు. అయితే విడాకులు తీసుకున్న కూడా అతని విషయంలో మా బాధ్యత ప్రేమ అంతే స్థాయిలో ఉంటుంది అని ఆశీష్ విద్యార్థి చెప్పుకొచ్చారు.అయితే రెండో పెళ్లి చేసుకోవడానికి గల కారణాలు ఏంటి అనేది మాత్రం రివీల్ చేయలేదు. మొదటి భార్యతో విడిపోవడానికి మనస్పర్థలే కారణం అని క్లారిటీ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ గా మారుతోంది.

# దివ్యాన్ష.. ఇలా హీటెక్కిస్తే ఎలా పాప?

మజిలీ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ దివ్యాన్ష కౌశిక్ ని అంత ఈజీగా ఎవరూ మరిచిపోరు. ఆ మూవీలో నాగ చైతన్య ప్రేయసి పాత్రలో ఆమె అద్భుతంగా నటించి మెప్పించింది. అయితే మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ కంటే సమంత బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడంతో మూవీ క్రెడిట్ మొత్తం ఆమెకి వెళ్ళిపోయింది.ఈ మూవీ తర్వాత రవితేజకి జోడీగా రామారావు ఆన్ డ్యూటీ చిత్రంలో నటించింది. అయితే ఈ చిత్రం డిజాస్టర్ అయ్యింది. ఇక సందీప్ కిషన్ కి జోడీగా పాన్ ఇండియా మూవీ మైఖేల్ తో గత ఏడాది ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ చిత్రం కూడా డిజాస్టర్ అయ్యింది. అలాగే ఇక నాగ శౌర్యకి జోడీగా పోలీసువారి హెచ్చరిక అనే సినిమా కూడా ఈ బ్యూటీ సైన్ చేసింది.ఈ మూవీ ప్రస్తుతం ప్రొడక్షన్ దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా సిద్దార్ధ్ తో టక్కర్ మూవీ ద్వారా ప్రేక్షకుల ముందుకి రాబోతోంది. పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కిన ఈ మూవీ ప్రమోషన్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ సినిమాపై సిద్దార్ధ్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. తెలుగులో ఈ మూవీతో మరల గ్రాండ్ గా తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకోవాలని ట్రై చేస్తున్నాడు.ఇదిలా ఉంటే దివ్యాన్ష ఈ మూవీ ప్రమోషన్స్ లో పాల్గొంటోంది. అందులో భాగంగా ఈ అమ్మడు హాట్ లుక్స్ తో మెస్మరైజ్ చేసే అందంతో మెరిసిపోతోంది.



# ఆ హీరోతో అనుపమ ఘాటైన రొమాన్స్!



అనుపమ పరమేశ్వరన్ 'రౌడీబోయ్స్' తో హద్దులు చెరిపేసిన సంగతి తెలిసిందే. యువ నటుడు అశిష్ తో లిప్ లాక్ సన్నివేశాల్లో నటించి తనపై ఉన్న పాత ముద్రని చెరిపేసుకుంది. అప్పటివరకూ గ్లామర్ పాత్రలకు దూరంగా ఉన్న అమ్మడు ఒక్కసారిగా ఇంటిమేట్ సన్నివేశంలో నటించే సరికి కుర్రాళ్లలో ఒక్కసారిగా ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమాతో అమ్మడి కెరీర్ కొత్త టర్నింగ్ తీసుకుంది. అప్పటివరకూ నత్త నడక సాగిన బ్యూటీ ఒక్కసారిగా స్పీడ్ పెంచింది.ఆ తర్వాత 'కార్తికేయ-2'లో డీసెంట్ రోల్ తో ఆకట్టుకుంది. పాన్ ఇండియాలో ఆ సినిమా పెద్ద విజయం సాధించడం కలిసొచ్చింది. ఆ క్రేజ్ తో ఏకంగా 'బటర్ ఫ్లై' తో లేడీ ఓరియేంటెడ్ భామగానూ లాంచ్ అయింది. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితం సాధించలేదు.ప్రస్తుతం కోలీవుడ్..మాలీవుడ్...టాలీవుడ్ లో సినిమాలు చేస్తుంది. అందులో 'టిల్లు స్క్వేర్' ఒకటి. ఇందులో సిద్దు జొన్నల గడ్డకు జోడీగా నటిస్తుంది. హీరోయిన్ గా అనుపమ నటించాలని సిద్దు పట్టుబట్టి మరీ ఎంపిక చేసాడు.అనుపమ ఎంట్రీ సినిమాకి అదనపు అస్సెట్ గానూ కనిపిస్తుంది. ప్రస్తుతం సినిమా సెట్స్ లో ఉంది. 'డీజేటిల్లు'కి సీక్వెల్గా తెరకెక్కుతోన్న సినిమాలో అనుపమ మరోసారి హద్దులు చెరిపేసిందని ఇన్ సైడ్ టాక్. హీరోతో ఇంటిమేట్ సన్నివేశాల్లో కాస్త హాట్ గానే నటించిందిట.స్టోరీ డిమాండ్ చేయడంతో కొన్ని సన్నివేశా ల్లో ఈ రకమైన సమీకరణాలు తప్పలేదని తెలుస్తుంది. మొదటి భాగంలో నేహాశెట్టి బోల్డ్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఆ పాత్ర సినిమాలో పర్ఫెక్ట్ గా వర్కౌట్ అయింది.సినిమా అంత పెద్ద సక్సెస్ అయిందంటే? నేహ శెట్టి పాత్ర అంతే కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడా బాధ్యతలు అనుపమ తీసుకుంది కాబట్టి! నేహాశెట్టికి ఏమాత్రం తగ్గకుండా మెప్పించాలి. యూత్ ని ఆకట్టుకునే బాధ్యత కాబట్టి అంతకు మించే ఉండాలని ఫాలోవర్స్ ఆశిస్తున్నారు.

# ప్రభాస్ సూపర్ హిట్ మూవీ ఫస్ట్ ఛాయస్ అతను కాదంట

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఈశ్వర్ మూవీతో టాలీవుడ్ లోకి హీరోగా అడుగుపెట్టారు. తరువాత రాఘవేంద్ర సినిమాలో నటించాడు. ఈ రెండు సినిమాలు బాగున్నాయనే టాక్ తెచ్చుకున్న కమర్షియల్ గా భారీ సక్సెస్ అందుకోలేదు. అదే సమయంలో ప్రభాస్ మూడో సినిమాగా వచ్చిన వర్షం బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. శోభన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఎంఎస్ రాజు నిర్మించారు.ప్రేమకథ చిత్రాలలో వర్షం మూవీ ఒక ట్రెండ్ సెట్టర్ గా నిలిచిపోయింది. ఇక ప్రభాస్ కి కూడా ఆ మూవీ స్టార్ హీరో ఇమేజ్ ని తీసుకొచ్చింది. ఈ సినిమాలో త్రిష ప్రభాస్ ఆన్ స్క్రీన్ రొమాన్స్ సాంగ్స్ సినిమా హిట్ లో కీలక భూమిక పోషించాయి. అలాగే గోపీచంద్ విలనిజం కూడా హైలైట్ అని చెప్పాలి. వర్షం సినిమా చూసినపుడు విలన్ గా ఆ పాత్రలో గోపీచంద్ ని మాత్రమే ఊహించుకోగలం.ఇప్పటికి వర్షం సినిమా చూస్తే ఫ్రెష్ మూవీ చూసిన ఫీలింగ్ కలుగుతుంది. రీసెంట్ గా రీరిలీజ్ చేసిన మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ప్రభాస్ ని దర్శకుడు శోభన్ ముందుగా హీరో అనుకోలేదంట. సూపర్ స్టార్ మహేష్ బాబుని దృష్టిలో ఉంచుకొని కథని రాశాడంట. కచ్చితంగా మహేష్ తోనే మూవీ చేయాలని ఆయ డేట్స్ కూడా తీసుకొని కథ చెప్పాడంట.అయితే కథ విన్న తర్వాత మహేష్ బాబు వర్షం స్టోరీ తనకి సెట్ కాదని తిరస్కరించారంట. అలా మహేష్ బాబు వదులుకుంటే తరువాత ఈ ప్రాజెక్ట్ లోకి ప్రభాస్ వచ్చాడు. సూపర్ స్టార్ నో చెప్పడంతో శోభన్ ప్రభాస్ కి స్టోరీ చెప్పడం అతనికి నచ్చేయడం మూవీ స్టార్ట్ కావడం చకచకా జరిగిపోయాయి. తరువాత సినిమా ఏ స్థాయిలో హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే.అయితే తెలుగులో బ్లాక్ బస్టర్ హిట్ అయిన ఈ మూవీలో హిందీలో టైగర్ ష్రాఫ్ హీరోగా సుదీర్ బాబు విల న్ గా తెరకెక్కించారు. అయితే బాలీవుడ్ లో ఈ మూవీకి పెద్ద ఆదరణ రాలేదు. ఇదిలా ఉంటే సూపర్ స్టార్ మహేష్ బాబు వర్షం సినిమాలో చేసి ఉంటే ఆయన ఖాతాలో కచ్చితంగా ఓ బ్లాక్ హిట్ పడేది అనే మాట వినిపిస్తోంది.



## లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాటసాని..



కర్నూలు ప్రతినిధి జూన్ 7 విభారే న్యూస్.....బుధవారం పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం:సల్కాపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయుల దేవాలయం మరియుశ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్మాణం కొరకు భూమి పూజ సర్పంచ్ మరియు ఎంపీపీ శారద,మద్దిలేటి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే మరియు టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు .అనంతరం పూజ కార్యక్రమం ద్వారా దేవాలయాల నిర్మాణం కొరకు భూమి పూజ చేసారు.. అనంతరం సర్పంచ్ మద్దిలేటి మాట్లాడుతూ మా గ్రామంలో ఎక్కడలేని విధంగా అభివృద్ధి చేశామని ఆయన అన్నారు. ప్రజలకు త్రాగునీటి సమస్య ఉందని తెలిసిన వెంటనే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంచినీటి పైప్లైన్ వేయించామని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా కల్లూరు మండల పరిధిలో ఉన్నటువంటి గ్రామాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్నామని ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...సల్కాపురం గ్రామ సర్పంచ్ మద్దిలేటి,ఎంపీపీ శారద,కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు...రవీంద్రనాథ్ రెడ్డి,శ్రీనివాసులు,గోపాల్ రెడ్డి,యుగంధర్ గౌడ్,గిడ్డయ్య,సుధాకర్ రెడ్డి,బతుకన్న,గాలన్న,వేణుగోపాల్ రెడ్డి,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన అల రోడ్ మరియు డ్రైన్లు ప్రారభం...





నంద్యాల జూన్ 7 విభారే న్యూస్నంద్యాల మున్సిపల్ పరిధిలోని 17వా వార్డ్ విశ్వనగర్ నందు గడప గడపకు మన ప్రభుత్వం నిధుల ద్వారా నూతన రోడ్స్ మరియు డ్రైన్ నేడు వార్డ్ కౌన్సిలర్ సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఫైలాన్ ఆవిష్కరించారు ఓఒం శిల్పా రవి,మున్సిపల్ ఛైర్మెన్ మాబునిస్స,ఎఅ గంగిశెట్టి మరియు పంశావళి,వార్డ్ ఇంచార్జ్ సుబ్బారాయుడు..ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్,ంఖఅూ డైరెక్టర్లు,వార్డ్ నాయకులు పాల్గొన్నారు...

## పలు పత్రికల్లో కథనాలకు స్పందించిన అధికారులు

పెదపూడి :కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పైన కాకినాడ కెనాల్ మట్టితో కప్పి కోట్ల రూపాయలు విలువ చేసే మట్టి దందా చేశారని విషయాన్ని పలు పత్రికల్లో కథనాలు ప్రచురించడం జరిగింది. వార్తకు స్పందనగా మంగళవారం ఉదయాన్నే కాలువ కప్పెట్టిన మట్టిని తొలగించి అధికారులు వచ్చేసరికి కాలువను సరిచేసి ఆ మట్టి మొత్తాన్ని కాలువ గట్టుపైన ఉంచడం జరిగింది. ఇదే విషయమై ఇరిగేషన్ అధికారులను వివరణ

కోరగా ఉన్నతాధికారులు వచ్చేసరికి మట్టిని తొలగించారని ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ తోసిపూడి అసిస్టెంట్ ఇంజనీర్ తెలియజేశారు. పత్రికల ద్వారా నిజాన్ని నిర్భయంగా రాయడం వల్లే కాలువను శుభ్రం చేశారని లేకపోతే ఇంకా మట్టి దందా నిర్వహిస్తూనే ఉండేవారిని వార్త వ్రాసి అధికారులను తట్టి లేపిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అక్కడి ప్రజలు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బంధువునంటూ మట్టి దందా నిర్వహించిన పసలపూడి కి చెందిన వ్యక్తి అసలు ఎమ్మెల్యేకి ఎవరో కూడా తెలియదని ఆ వ్యక్తిపై ఇదివరకే పలు ఆరోపణలు ఉన్నాయని స్థానిక నాయకులు వివరణ ఇచ్చారు.

# హనుమాయమ్మ ను చంపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి ....

### బీఎస్పీ పార్టీ మాల మహానాడు డిమాండ్ ...



నందికొట్కూరు జూన్ 7. విభారే న్యూస్హనుమాయమ్మను చంపిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్ స్వాములు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అబ్రహం డిమాండ్ చేశారునంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా స్వాములు అబ్రహాము లు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం రావివారిపాలెం గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సుధాకర్ అనే వ్యక్తి టిడిపిలో ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నాడని రాజకీయంగా ఎదుగుతున్నాడనే దురుద్దేశంతో వైఎస్ఆర్సిపి కి చెందిన అగ్రవర్ణ వ్యక్తి కొండలరావు ఆయన సమీప బంధువులైన మహేష్ రవణమ్మ ఇంకా కొంత మంది కలిసి సుధాకర్ భార్య హనుమాయమ్మ ను ట్రాక్టర్ తో గుద్ది చంపడం ఎంతవరకు సమంజసం అని ఇంత దారుణానికి ఒడిగట్టిన వ్యక్తులపై హత్యఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఎక్కడ చూసిన వైఎస్ఆర్సిపి నాయకులు చేసే ఆగడాలకు ప్రజలు స్వేచ్ఛను సమానత్వాన్ని కోల్పోతున్నారని రాష్ట్రంలో బహుజనులకు స్వేచ్ఛ లేదని వారు అన్నారు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బహుజనులను సమాయత్తం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు రామకృష్ణ బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఆగస్టు ఎర్రన్న ఏసు తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి సమస్యను పరిష్కరింకాకపోతే ఉపేక్షించేది లేదు ....

### ఏపీ ఆర్ సి ఎస్.భూగర్భ జలాల కాలుష్యానికి కారణం అవుతున్న ఉప్పునీటి రొయ్యల చెరువులను రద్దు చేయాలి



.పెదపూడి కాకినాడ జిల్లా పెదపూడి మండలం కైకవోలు గ్రామంలో మడికి సత్యం అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం కాకినాడ డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి. రమేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదపూడి మండలంలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు త్రాగునీటి సమస్య ఎదుర్కొంటున్నారన్నారని గ్రామాల్లో జనావాసాలకి దగ్గరలో ఉన్న ఉప్పునీటి రొయ్యల చెరువుల సాగు వలన మంచినీటి బావులు, చేతిపంపులలో నీరు కలుషితం అయిపోయి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారని. త్రాగునీరు కొనుక్కుని తాగే పరిస్థితి దాపురించిందన్నారు. భూగర్భ జలాల కాలుష్యానికి కారణం అవుతున్న ఉప్పునీటి రొయ్యలు చెరువులను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెదపూడి మండలంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ డివిజన్లోని ప్రజా సమస్యలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని. అప్రకటిత విద్యుత్ కోతలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం లోని సమస్యలు, కౌలు రైతుల సమస్యలు వంటి ప్రజా సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో తిరిగి, ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాడుతామన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కడితి సతీష్, జిల్లా నాయకులు ఏల్లే సత్తిబాబు, వడ్లమూరి మంగాదేవి, వల్లూరి సత్తిబాబు, గుండుపల్లి శ్రీ రంగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి....!

### అధికారులకు ఆదేశాలు జరిచేసిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్....!



జూన్ 7 ఏలూరు జిల్లా )వి.విశ్వనాథ్ జిల్లాలో ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పెంపొందించే ప్రయత్నంలో, ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని పూర్తి స్థాయి వైద్య కళాశాలగా మార్చే లక్ష్యంతో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఇంజనీర్ అధికారులకు ఆదేశాలు జరిచేసారు. ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాల్సిన అవసరాన్ని చెప్పారు. ఇంజనీర్, పరివర్తన ప్రణాళికను త్వరితగతిన అమలు చేసేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక జనాభా యొక్క వైద్య అవసరాలను అందిస్తూ, చాలా కాలంగా ఒక కీలకమైన ఆరోగ్య సంరక్షణ సదుపాయం. ఔత్సాహిక వైద్యులకు నాణ్యమైన వైద్య విద్యను అందించడం మరియు ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడం.ఔత్సాహిక వైద్యులకు నాణ్యమైన వైద్య విద్యను అందించడం మరియు ఈ ప్రాంతంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం

యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఆసుపత్రిని వైద్య కళాశాలగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం పెరుగుతున్న డిమాండ్ను తీర్చడం మరియు వైద్య అధ్యయనాల కోసం ఒక బలమైన విద్యా సంస్థను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అన్నారు.ప్రాజెక్ట్ విజయవంతంగా పూర్తి చేయడానికి అవసరమైన వనరులు మరియు సహాయాన్ని కేటాయించేలా చూసేందుకు జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులతో సన్నిహితంగా పనిచేస్తోందనీ భాగస్వాములైన అందరి సమిష్టి కృషితో, ఏలూరులో పూర్తిస్థాయిలో పనిచేసే మెడికల్ కాలేజీ స్థాపనకు మార్గం సుగమం చేస్తూ నిర్మాణ పనులు వేగంగా ముగించాలని కోరారు.

# నాయకులు కార్యకర్తలు ముందుండి నారా లోకేష్ ను నడిపించాలి

### లమాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను బద్వేల్ లో జయప్రదం చేయాలని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే కే విజయమ్మ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈనెల 9 10 తేదీల్లోబద్వేల్ లో నారా లోకేష్ పాదయాత్ర ఉంటుందని ఆమె తెలిపారు బద్వేలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన నాయకులు కార్యకర్తలు సమావేశంలో ఆమె మాట్లాడారు కడప జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర గత కొద్ది రోజులుగా జరుగుతుందని 9వ తేదీ బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలంలో నారా లోకేష్ పాదయాత్ర మొదలవుతుందని అక్కడినుండి ఆయన బద్వేలుకు రావడం జరుగుతుందన్నారు నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బద్వేల్ కు తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు బద్వేల్ లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు ఈ బహిరంగ సభకు భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు రావడంతో పాటు పార్టీ అభిమానులు ప్రజలు రావాలని ఆమె మరి మరి కోరారు వైకాపా పాలన అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందని రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయినట్లు విజయమ్మ తెలిపారు నిరుద్యోగ సమస్య పెరగడంతోపాటు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆమె అన్నారు కరెంటు చార్జీలు ఇప్పటికే మూడుసార్లు పెంచినట్లు విజయమ్మ తెలిపారు ఇది అన్యాయమని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వారిని జైలుకు పంపుతున్నారని ఆమె తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇలా ఎప్పుడైనా జరిగిందని ఆమె సూటిగా ప్రశ్నించారు ఇప్పటికే ఎంతోమంది వైకాపా వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేస్తున్నారని మరికొందరిని వైకాపా నాయకులు హత్య చేశారని ఆమె ఆరోపించారు విద్యార్థినులకు రక్షణ లేకుండా పోయిందన్నారు నవరత్నాలు ఎప్పుడో రాలిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు ప్రజలకు మంచి చేస్తున్నామని చెబుతున్న వైకాపా నాయకులు చేసిన మంచి అంటూ ఏదీ లేదన్నారు రైతులకు ఉరివేసేందుకు మీటర్లు ఏర్పాటు చేస్తున్నారని విజయమ్మ విమర్శించారు

## ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలి.

### - టౌన్ బ్యాంక్ ఛైర్మన్ యూకే రాజశేఖర్.



ఎమ్మిగనూరు జూన్ 7 విభారె న్యూస్.స్థానిక టౌన్ బ్యాంకు కార్యాలయంలో చైర్మన్ యూకే రాజశేఖర్ ఆధ్వర్యంలో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు బ్యాంకు సిబ్బంది మెరుగైన సేవలు అందించి ఖాతాదారులను సంతృప్తి పరచాలి. ఖాతాదారులు ఎప్పుడైతే సంతృప్తి పడతారో వారి సేవల ద్వారానే బ్యాంక్ అభివృద్ధిలోకి పయనింప చేయుటకు అవకాశం ఉంటుందని కావున బ్యాంకు సిబ్బంది అందరూ సమిష్టి కృషితో పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంకు సీఈఓ గంగాధర్, డైరెక్టర్స్ సయ్యద్ చాంద్, మహానందయ్య శెట్టి, వడ్డే రంగన్న, గంగుటి, శ్రీరాములు, రజాక్, పల్లవి, రాజశేఖర్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా

### -లబ్ధి దారులకు 5 లక్షల 57వేల అందజేత

### -ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి



నంద్యాల ప్రతినిధి జూన్ 7 విభారే న్యూస్పేద, బడుగు, బలహీన వర్గాల ఆరోగ్య భరోసాకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ పథకంలో 3వేల రోగాలకు ఉచితంగా వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చారు. ఆరోగ్యశ్రీ క్రింద రాని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సాయాన్ని అందిస్తూ ఆరోగ్య బద్రతకు భరోసా కల్పించడం జరుగుతున్నది. నంద్యాల నియోజకవర్గలో బుధవారం 7మంది లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన 5లక్షల 57 వేల రూపాయల విలువగల చెట్లను ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి అందజేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గంలోని లబ్ధిదారుల తరుపున సీఎం జగన్మోహన్రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ క్రింద నేటికి 3వేల రోగాలకు ఉచిత చికిత్సలను అందజేయడం జరుగుతుందన్నారు.అయితే ఆరోగ్యశ్రీ క్రింద రాని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ఆర్థిక సాయం అందిస్తూ చికిత్స అందిస్తున్నామన్నారు. నంద్యాల నియోజకవర్గం పరిధిలో నేటికి ఎల్టీసీలతో కలిపి 4కోట్ల 92లక్షల 55 వేల రూపాయల ఆర్థిక సాయం సంబంధిత లబ్ధి దారులు పొందడం జరిగిందన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న సీఎం జగన్మోహన్రెడ్డికి లబ్ధి దారుల తరుపున ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు సీఎంకు, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర దృశ్యకళాల డైరెక్టర్ సునీత అమృత రాజ్, రాష్ట్ర ఆప్కో డైరెక్టర్ సబ్బారాయుడు, వైస్ చైర్మన్ పాంషావలి, వైసీపీ కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నాటుసారా పై ఉక్కుపాదం....!

జూన్ 7 ఏలూరు జిలావి.విశ్వనాథ్ బుదవారం నాడు ఏలూరు జిల్లా ఎస్పీ హెడ్క్వార్టర్స్ లో ప్రజారోగ్యానికి హాని కలిగించే నాటు సారా తయారీ మరియు పంపిణీని అరికట్టడానికి ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు తీసుకోవాల్సిన కీలక చర్యలపై అధికారులకు ఆదేశాలు అందజేశారు.ఈ ప్రమాదకరమైన పదార్థం యొక్క ఉత్పత్తి మరియు పంపిణీని పై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) మార్గదర్శకత్వంలో, చట్టాన్ని అమలు చేసే సిబ్బందికి పరిస్థితి యొక్క తీవ్రత మరియు సమాజ శ్రేయస్సును రక్షించడానికి కఠినమైన చర్యల ఆవశ్యకత గురించి వివరించారు. చెక్పోస్టుల గుండా వెళ్లే ప్రతి వాహనం నాటు సారా జాడను పసిగట్టేందుకు నిశితంగా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని



ఎస్పీ చెప్పారు.అలుపెరగని న్యాయ సాధనలో అధికారుల అంకితభావాన్ని, నిబద్ధతను గుర్తించి వారి అసాధారణమైన పనితీరు కనబరిచి విధుల నిర్వహణలో ఉన్నత స్థాయికి చేరుకున్న వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**